శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము
సుల్తాన్ బజార్, హైదరాబాద్. ఆం. ప్ర.

వ్యాకరణ చంద్రిక

మొదటి పాఠము

రీ ఆర్గనైజుడు సెకండరీస్కూలు కోర్సుఫైనలు సిలబసు ననుసరించి

విద్వాన్ బుఱ్ఱా వెంకటప్పయ్య
విద్వాన్ దేవరకొండ చిన్నికృష్ణశర్మ

8/508
9-1-71

శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయము.
విభాగము ....
విభాగ సంఖ్య ....

ప్రకాశకులు

వేంకట్రామ అండ్ కో.,

విజయవాడ — మద్రాసు

1949

కాపీరైటు రిజిస్టర్డు)

(వెల 0-8-0

శ్రీః

వ్యాకరణ చంద్రిక

మొదటి ఫారము

1 వ పాఠము

వాక్యము

మన మనస్సులోని భావముల నితరులకుఁ దెలుపుట యెట్లు?

భాషమూలమున మనస్సులోని భావములను వ్యక్తీకరింతుము.

భాష యనఁగా నేమి?

శబ్దసముదాయమే భాష యనఁబడును.

ఈ క్రింది శబ్దముల కూర్పులు గమనింపుము.

1. రాముఁడు తెలుఁగు పుస్తకము చదువుచున్నాఁడు.
2. తిలకు తన దేశ ప్రజలలో వీరపూజ కొరవడి దిద్దెను.
3. దాదాభాయి నౌరోజీ స్వరాజ్య సిద్ధాంతమును ప్రతిపాదించెను.

పై మాటల కూర్పులను జదువుటవలన వాని యందు సంపూర్ణమైన భావము కలదని తెలియుచున్నది.

ఈ క్రింది మాటల కూర్పులనుగూడ గమనించుము.

1. మా తోఁటలో మామిడి చెట్లు
2. పొలములోఁ బశువులు
3. రేడియోవలన వార్తలు త్వరగా

వీనిని జదివి నందున మనము గ్రహించున దేమి ?

వీనివలన సంపూర్ణమైన భావము వెల్లడింపఁ బడుట లేదు. సంపూర్ణమైన భావము వ్యక్తమగుటకు మన మేమి చేయవలెను ?

ప్రతి మాటలకూర్పునకును మఱికొన్ని **పదములు** చేర్చవలెను.

అట్లు చేర్చిన

1. మా తోఁటలో మామిడిచెట్లు గలవు.
2. పొలములో బశువులు మేయుచున్నవి.
2. రేడియోవలన వార్తలు త్వరగాఁ దెలియుచున్నవి.

అని సంపూర్ణ భావము వెల్లడింప గల్గును.

ఇందువలన మనము గ్రహించిన దేమి ?

ఏవో పదములు కూర్చుటవలననే మన భావము పూర్తిగా వెల్లడింపలేమని గ్రహించితిమి.

ఈ క్రింది దానిని గమనించుము.

1. రా.
2. వచ్చుచున్నాను.

ఇవి సంపూర్ణభావము వెల్లడించుచున్నవా లేవా?

ఈ రెండు వాక్యములుగూడ నొక్కొక్క పదము మాత్రమే కలిగియున్నను, సంపూర్ణమైన భావము వెల్లడించుచున్నవి. 'రా' అనగాఁ 'నీవు రా' అనియును, 'వచ్చుచున్నాను' అనఁగా "నేను వచ్చుచున్నా" ననియును మనము గ్రహింపఁగలము. ఇచ్చట 'నీవు', 'నేను' అను పదములు లోపించినను భావము పూర్తిగా తెలియుచునే యున్నది.

? కాఁబట్టి పదములు కూర్చుటలో మనము గమనింపవలసిన దేమి?

(పదముల కూర్పువలన సంపూర్ణభావము వ్యక్తీకరింపఁబడవలెను.)

ఇట్టి మాటలకూర్పునకే వాక్యమని పేరు.

? కాఁబట్టి వాక్యమనఁగా నేమని చెప్పవలెను?

(సంపూర్ణార్థము నిచ్చు నొక పదముగాని, పదసమూహముగాని వాక్యమనఁబడును.)

ఈ క్రింది పదసమూహములలో వాక్యములైన వానికి + గుర్తును, మిగిలినవానికి × గుర్తును ఉపయోగించి, యేవి వాక్యములో, నేవి వాక్యములు కావో యీ పట్టికలో చూపఁబడినట్లు గుఱుతింపుము.

సంఖ్య	గుర్తు	పదసమూహము
1	×	పగలంతయు రైతు పొలములో
3	+	అర్జునుఁడు మత్స్యయంత్రమును భేదించెను.

1. పగలంతయు రైతు పొలములో
2. శ్రీరాముఁడు శివునివిల్లు విఱిచి
3. అర్జునుఁడు మత్స్యయంత్రమును భేదించెను
4. నలుఁడు జూదమాడి
5. శ్రీకృష్ణుఁడు వసుదేవుని కుమారుఁడు
6. మనకు 1947 వ సం॥లో వచ్చెను
7. శ్రీ రాజగోపాలాచారి మన దేశమునకు
8. నేను బాగుగాఁ జదివినతరువాత
9. సహారా ప్రపంచములో నెల్ల పెద్దయెడారి
10. అహింసయే పరమధర్మము
11. చదువకుము
12. మాటాడుచున్నాము

అభ్యాసము

ఈ క్రిందివానికిఁ దగుమాటలు చేర్చి వాక్యములుగా వ్రాయుము.

1. ఎక్కములు రానివారికి లెక్కలు
2. వ్యాకరణము భాషలోని తప్పొప్పులను
3. మన మాతృభాష
4. హిమాలయములు ప్రపంచములో
5. గర్జించును
6. శ్రీరాముఁడు తండ్రియాజ్ఞను
7. నూఱు పద్యములుగల పుస్తకమునకు
8. పిసిపిల్లల మాటలు ముద్దుగా
9. మిక్కిలి సువాసనగల పుష్పము
10. "కావు కావు" మని యఱచును.
11. తెనుఁగుభాష వినుటకు

ప్రశ్నలు

1. ఎట్టి పదసమూహము వాక్య మనఁబడును?
2. భాష యనఁగా నేమి?

అభ్యాసము

ఈ క్రింద నీయఁబడిన పదములకు గీత లున్నచోటులం దగు వానిని జేర్చి వాక్యములుగా వ్రాయుము.

1. —నడచుచున్నావు
2. —పగటియందుఁ బ్రకాశించును
3. —చదువుచున్నాను
4. —వచ్చితిరి
5. —వలన గాలిలోఁ బ్రయాణము చేయవచ్చును.
6. మన హిందూదేశమునకు ఉత్తరమున పెట్టని కోట.
7. —శ్రీరాముని భార్య
8. —మొఱగును
9. ఆవుపాలు బలమును—
10. నేను పాఠమును—
11. రాముఁడు రావణుని—
12. దశరథుఁడు అయోధ్యను—

2 వ, పాఠము

వాక్యభేదములు

క్రింది వాక్యములను జదువుఁడు.

1. రాముఁడు రావణుని సంహరించెను.
2. అతఁడు బడికిఁ బోలేదు.
3. ఔరా! హనుమంతుఁడు సూర్యునే మ్రింగఁబోయెనా!
4. నీవు మదరాసును చూచితివా ?

ఈ వాక్యము లన్నియు నొకటిగా నున్నవా? వాని యందలి భేదమును గమనింపుము. మొదటివాక్యము "రాముడు రావణుని సంహరించెను" అని యొక సంగతి నిశ్చయముగాఁ జెప్పుచున్నది.

(ఒక విషయము నిశ్చయించి చెప్పునది
నిశ్చయార్థక వాక్య మనఁబడును)

రెండవ వాక్యములో "అతఁడు బడికి పోలేదు" అనుట వలన "బడికి పోవుట" యనుపని చేయలేదని వ్యతిరేకార్థము చెప్పఁబడినది. ఇట్టి వాక్యము నేమందురు? వ్యతిరేకార్థక వాక్యము.

(వ్యతిరేకార్థము చెప్పునది వ్యతిరేకార్థక వాక్యము)

మూఁడవ వాక్యములో హనుమంతుఁడు సూర్యునే మ్రింగఁబోవుట వలనఁ గలిగిన యాశ్చర్యము వ్యక్తమగుచున్నది.

(ఆశ్చర్యభావము వెల్లడించునది ఆశ్చర్యార్థక వాక్యము.)

నాలుగవ వాక్యములో ఎట్టి నిశ్చయార్థముగాని, వ్యతిరేకార్థముగాని ఆశ్చర్యార్థముగాని లేక ఒక సందేహము తీర్చుకొనుటకై ప్రశ్న మడుగఁబడినది. ఇట్టిది ప్రశ్నార్థక వాక్యము.

(ప్రశ్నము సూచించుచున్నది ప్రశ్నార్థక వాక్యము.)

ఈ క్రిందివానిలో నేవి యేరీతి వాక్యములగునో గమనించి నిశ్చయార్థమునకు '+' సంజ్ఞయు, వ్యతిరేకార్థమునకు '×' గుర్తును, ఆశ్చర్యార్థకమునకు '!' గుర్తును ప్రశ్నార్థకమునకు '?' గుర్తును నుపయోగించి వ్రాయుము.

1. వేసఁగిలో ఎండలు మిక్కుటముగా నుండును.
2. నైలునదికంటెఁ బొడవైన నది ప్రపంచములో లేదు.
3. అక్బరు హిందువులను ద్వేషింప లేదు.
4. నేఁడు మిక్కిలి చల్లగా నున్నది.
5. ఆహా! నీ వెంత యమాయకుఁడవు!

6. వాఁడెచటికి వెళ్ళెను ?

7. ఔరా! కాల మెంత చెడ్డది ?

8. గాలింపు గంగవలెఁ దిరుగుటయే సెలవులకుఁ బ్రయోజనమా ?

9. నీవన్నమాట నిజము.

10. బియ్యమునకును అన్నమునకును సంబంధ మేమి ?

11. మన ఫొటోలలోఁ గదలికలు కనిపించవు.

12. పరాయి ప్రభుత్వము జాతీయ విజ్ఞానమునకుఁ జేయూఁత నిచ్చునా ?

13. ఆహా చంద్రు డెంత చల్లనివాఁడు !

14. అబ్బ! ఈ గాడ్పులు ప్రాణములు తీయుచున్నవిగదా!

15. నీ వెన్ని చెప్పినను నేను వినను.

16. శ్రీకృష్ణదేవరాయలు విజయనగరమును పాలించెను.

(గమనిక:— ఆశ్చర్యార్థక వాక్యములలో ఓహో, ఔరా, అయ్యో, బళే, అనునట్టి పదములును '!' సంజ్ఞయును, ప్రశ్నార్థక వాక్యములందు ఏమి ఎక్కడ ఎందులకు అనునట్టి పదములును '?' సంజ్ఞయును, వ్యతిరేకార్థక వాక్యమున లేదు, కాదు, అనునట్టి పదములును సామాన్యముగా నుండునని తెలియవలెను.)

అభ్యాసము

మీ పాఠ్యపుస్తకమునుండి పైఁ జెప్పఁబడిన నాలుగు విధముల వాక్యములలో నొక్కొక్కదాని కైదేసి యుదాహరణముల నిమ్ము.

3 వ పాఠము

వాక్యాంతరీకరణము

ఓహో! శిరీషకుసుమ మెంత కోమలము! ఇదియే వాక్యము?

ఇది ఆశ్చర్యార్థక వాక్యము.

దీనిని నిశ్చయార్థకవాక్యముగా మార్చవలెనన్న నేమి చేయవలెను?

ముందు వాక్యములోని భావము గ్రహింపవలెను. శిరీషకుసుమము మిక్కిలి కోమల మైనదనికదా! వాక్యములోని భావము. కనుక 'శిరీషకుసుమము మిక్కిలి కోమలము' అని మార్చినచో నది నిశ్చయార్థక మగుచున్నది.

దీనినే ప్రశ్నార్థకముగా గూడ మార్చవచ్చును. శిరీషకుసుమ మెంతో కోమలముగా నున్నందువలనఁగదా యాశ్చర్యము గల్గినది.

అందువలనఁ బూవు లన్నిటిలో నిది కోమల మని తెలియుచున్నది. కాఁబట్టి శిరీషకుసుమముకంటెఁ గోమలమైన సుమము లేదనియే యీ వాక్యములోని భావము.

శిరీషకుసుమముకంటెఁ గోమలమైన సుమ మేది?

అన్నచో నది ప్రశ్నార్థక వాక్యమగును. ఇట్లే దీనిని వ్యతిరేకార్థకముగా మార్చవలెనన్నచో "శిరీషకుసుమము

కంటెంగోమలమైన సుమములేదు" అనవలెను. ఇది వ్యతిరేకార్థక క్రియతోఁగూడి నందువలన వ్యతిరేక కార్థక వాక్యమైనది. ఇట్లే నిశ్చయార్థకములను వ్యతిరేకార్థములుగను, ఆశ్చర్యార్థకములుగను, ప్రశ్నార్థకములుగను, పరస్పరము మార్చవచ్చును.

వాక్యములను నిర్దిష్టరీతిని మార్చుటకే వాక్యాంతరీకరణ మందురు

గమనిక: — ఒక వాక్యమును నీవే రకమగు వాక్యముగా మార్చినను; భావము మారఁగూడదు.

ఈ క్రింది వాక్యాంతరీకరణ విధానము గమనించుము.

నిశ్చయార్థక వాక్యము	వ్యతిరేకార్థక వాక్యము
1. గులాబి మిక్కిలి యందమైన పుష్పము	1. గులాబికంటె నందమైన పుష్పము లేదు
2. హనుమంతుడు రామభక్తులలో గొప్పవాఁడు.	2. రామభక్తులలో హనుమంతునికంటె గొప్పవాఁడు లేఁడు.
3. నేను మీ యింటికిఁగాక యెక్కడికైన వచ్చెదను.	3. నేను మీయింటికైనచో రాను.

ఆశ్చర్యార్థక వాక్యములు	ప్రశ్నార్థక వాక్యములు
1. ఓహో! గులాబి యెంత యందమైన పుష్పము?	1. గులాబికంటె నందమైన పుష్ప మేది?
2. హనుమంతుఁడు రామ భక్తులలోనెల్ల గొప్ప వాఁడు కదా!	2. రామభక్తులలో హను మంతునికంటె గొప్పవాఁ డెవఁడు?
3. నేను మీ యింటికా వచ్చుట!	3. నేను మీ యింటి కెట్లు వత్తును?

ఇదేవిధముగా వాక్యాంతరీకరణమున ప్రధానవాక్యములోని భావము చెడకుండ నిర్దిష్టరీతిని మార్చవలెను.

అభ్యాసము

1

ఈ క్రింది వానిలో నాశ్చర్యార్థకములను నిశ్చయార్థకములుగను, వ్యతిరేకార్థకములను నిశ్చయార్థకములుగను మార్చుము.

1. ఓహో! తాజ్ మహాలు ఎంత సుందరభవనము!
2. అద్దాలయిండ్లలో నివసించువా రితరుల యిండ్లపై ఱాలు ఱువ్వరాదు.
3. రామాయణముకంటె నుత్తమ కావ్యము లేదు.

4. అనుమానభూతము సకలకష్టములకు మూలముగదా !
5. చెట్టులేనిచోటనాముదపుఁ జెట్టు మహావృక్షము కాదా!
6. అతఁడెంత స్వార్థ రహితుఁడో !
7. శ్రీకృష్ణదేవరాయ లెన్నఁడు నపజయము నెఱుఁగఁడు.
8. ఆహా ! ఈ జింక యెంత పోతరించి యున్నది !
9. మగనిశిర మెక్కుట తగునఁటే ! గంగ !
10. నేను మర్యాదదప్పి మాటలాడను.

అ భ్యా స ము

2

పై వాక్యములనే ప్రశ్నార్థకములుగా మార్చుము.

అ భ్యా స ము

3

ఈ క్రింది నిశ్చయార్థకములను వ్యతిరేకార్థకములుగా మార్చుము.

1. మనుష్యులలోఁ గొందఱే సజ్జనులై యుందురు.
2. నాకు సంగీతము మిక్కిలి ప్రియము.
3. సంపెంగ అన్ని పుష్పములకంటెను సువాసనగలది.
4. ద్రోణుని శిష్యులలో అర్జునుఁడే గణనీయుఁడు.

5. నీవు కలముతోడనే వ్రాయుదువు.
6. అలెగ్జాండ రన్ని దేశములను గెలిచెను.
7. పురుషోత్తముఁ డొక్కడే యతని నెదిరించెను.
8. చక్రవర్తులలో అశోకుఁడే యహింసను బాటించెను.
9. భాష లన్నింటిలో ఆంధ్రభాష విన నింపైనది.
10. సత్యముకంటెను పరోపకారము ఘనము.

ప్రశ్నలు

1. వాక్యములు అవి తెలుపు భావములను బట్టి యెట్లు విభజింపఁబడెను.
2. వాక్యాంతరీకరణమున గమనింప వలసిన యంశ మేమి?

4 వ, పాఠము

వాక్యాంగములు

కర్త, కర్మ, క్రియలు.

1. కర్త

ఈ క్రింది పదసమూహములను గమనింపుము.

1. నా ధనమును దొంగిలించినాఁడు.
2. చదువుచున్నది.
3. పొలములో మేయుచున్నది.

ఇవి వాక్యము లగునా ?

ఇవి వాక్యాంగములే (వాక్యభాగములు)

కాని వాక్యములుకావు.

ఇవి వాక్యములు కావని యెట్లు చెప్పఁగలవు?

మొదటిమాటల కూర్పులో 'నాధనమును దొంగిలించినాఁడు' అన్న మాత్రమున 'ఎవఁడు?' అని ప్రశ్న కలుగుచున్నది.

ఇట్లే రెండవదానిలో 'ఎవతె' చదువుచున్నది? అని ప్రశ్నించవలసి వచ్చుచున్నది.

మూఁడవదానిలో 'ఏది' పొలములలో మేయుచున్నది? అని ప్రశ్నింపవలెను.

ఇట్లు వరుసగా ఎవఁడు, ఎవతె, ఏది అను ప్రశ్నములు కలిగి వానికి సమాధానముగా వచ్చు పదము తెలిసినఁగాని యర్థము పూర్తిగా బోధపడదు.

ధనమును దొంగిలించుట అను పనిచేసినవాఁ డెవఁడు? చదువుచున్నది ఎవతె? పొలములలో మేయుచున్నది ఏది? అని వరుసగా ఆయా పనులుచేసిన దెవరో చెప్పినఁగాని వాక్యములు పూర్తికావు.

ఒకపని చేసినదెవరో వారిని తెలుపువదము కర్త యనఁబడును.

కాబట్టి కర్త యనఁగా నేమి?

(పని చేసిన వానిని తెలుపు పదము కర్త.)

(ఒక వాక్యముఁ చదువఁగనే ఎవఁడు, ఎవతె, ఏది ఎవరు లేక ఏవి అని ప్రశ్నింపఁగా వచ్చు సమాధానము కర్త యగును.)

ఈ క్రింది పదములలోఁ గర్తృపదములను గమనింపుము.

1. చిలుకలు పలుకును.
2. సూర్యుఁడు కాంతి నిచ్చును.
3. రాముఁడు వచ్చెను.
4. సీత పాడుచున్నది.
5. ఏనుఁగులు ఘీంకరించు చున్నవి.

2. కర్మ

ఈ క్రింది పదసమూహములను జదువుము.

1. వాఁడు త్రాఁగెను.
2. సింహము చంపెను.
3. కృష్ణుఁడు వివాహ మాడెను.

ఇవికూడ వాక్యాంగములే. కాని వాక్యములు కావు. ఈ వాక్యములు చదువఁగనే కలుగు ప్రశ్నము లెట్టివి?

1. వాఁడు దేనిని త్రాగెను?

2. సింహాము వేనిని లేక యెవరిని చంపెను.

3. కృష్ణుఁడు ఎవ తెను వివాహామాడెను.

అని వరుసగా దేనిని. వేసని, ఎవరిని, ఎవసిని, ఎవ తెను అను ప్రశ్నములు కలిగినవి.

1. వాఁడు పాలను త్రాగెను.

2. సింహాము జంతువులను మనుష్యులను జంపెను.

3. కృష్ణుఁడు రుక్మిణిని వివాహామాడెను.

అని చెప్పినచో సంపూర్ణభావము తెలియుచున్నది.

ఇందు లోపించిన వాక్యాంగము లేవి ?

పాలను, జంతువులను, రుక్మిణిని అనువదములు.

(వాక్యము చదివినపుడు దేనిని, వేనిని, ఎవనిని, ఎవరిని, ఎవ తెను అను ప్రశ్నములు కలిగినచో వానికి సమాధానములుగా వచ్చు పదములు కర్మ లనఁబడును.)

కర్మయనఁగా కర్త చేసిన పనియొక్క ఫలమును అనుభవించునది.

ఈ క్రింది వాక్యములందలి 'కర్మ'లు గుర్తింపుము;

1. రావణుడు సీతను దొంగిలించెను.

2. జటాయువు రావణుని అడ్డగించెను.

3. వాఁడు జటాయువును వధించెను.

4. హనుమంతుడు లంకను దహించెను.
5. శ్రీరాముఁడు సీతను బరిగ్రహించెను.

3. క్రియ

1. శ్రీశైలము తెలుఁగు దేశములో ఉన్నది.
2. పట్టాభి రాష్ట్రపతి అయ్యెను.
3. సూర్యుఁడు తూర్పున ఉదయించును.
4. సరోజనీనాయుఁడు చాల పుస్తకములను రచించెను.

పై వాక్యములలో గుర్తించిన పదములను విడచి వాక్యములు చదువుము. అట్లు చదివినచో అర్థము పూర్తిగాఁ దెలిసెనా ?

ఈ గుర్తింపఁబడిన పదములు చేయుపని యేమి ?

అవి కర్తయొక్క స్థితిని లేక కర్త చేసిన పనిని తెలుపుచున్నవి. ఇవి క్రియలు.

క్రియ యనఁగా నేమి ?

ఒకపని చేయుటను కాని స్థితినిగాని తెలుపునది క్రియ.

ఈ క్రింది వాక్యములలోని క్రియాపదములను గుర్తింపుము.

1. నేను ఆరవ తరగతి చదువుచున్నాను.
2. గుఱ్ఱము మిక్కిలి వేగముగాఁ బరుగెత్తును.

3. గోదావరినది యొడ్డున రాజమహేంద్రవరము కలదు.
4. ఆవు పాలను ఇచ్చును.
5. బల్లపై కూర్చుండుము.

కాఁబట్టి వాక్యమెన్ని భాగములుగా నుండును.

కర్త, కర్మ, క్రియలని మూడు భాగములుగా నుండును.

కర్త, కర్మ, క్రియలకు వాక్యాంగము లని పేరు

ఈ క్రింది వాక్యములను జూడుము

1. నేను పశుగత్తి తిని
2. వాఁడు నడచెను
3. ఆమె వెళ్ళెను

ఈ వాక్యములందు కర్మను గుర్తింపఁగలవా ?

ఇందు దేనిని, వేనిని, మొదలయిన ప్రశ్నములు వేయుట కవకాశమే లేదు. కర్మ లేకుండఁగనే యివి వాక్యములైనవి. కాఁబట్టి కర్మ లేకపోయినను వాక్యములు పూర్తియగును.

1. చదువు చున్నాను
2. వచ్చుచున్నావు
3. వెళ్ళితిమి

వీనిలో కర్తృపదము లీయఁబడెనా ?

లేదు. కాని కర్తలను మనము గ్రహింపఁగలము

'చదువుచున్నాను' అన్నప్పుడు 'నేను చదువుచున్నాను' అనియు

వచ్చుచున్నావు అనఁగా 'నీవు వచ్చుచున్నావు' అనియును,

'వెళ్ళితిమి' అన్నందువల్ల 'మేము వెళ్ళితిమి' అని యర్థమగును.

కాఁబట్టి కొన్ని వాక్యములలో కర్త లోపించి కూడ నర్థము పూర్తియగును

అభ్యాసము

ఈ క్రింది వాక్యములలోని కర్త, కర్మ, క్రియలను ఈ పట్టికలోఁ దెలుపఁబడిన రీతిగా వివరింపుము

వాక్యము వరుస సంఖ్య	కర్త	కర్మ	క్రియ	సహాయకము
1	వార్తాహారుఁడు		ఏ తెఁచినాఁడు	కనిగిరిసీమనుండి

1. కనిగిరి సీమనుండి వార్తాహారుఁ డే తెంచినాఁడు
2. సత్వరమే లోనికిఁ బ్రవేశపెట్టుము
3. మీ రాజుగారి మాటలను జెప్పికొనుము
4. మిడుత యగ్నివైపునకే పర్వెత్తును
5. నే నెంతగఁ బ్రయత్నించినను, దీని నావలేకున్నాను

6. మీ యమ్మ యెక్కడ నున్నది?
7. ఆగుఁ డాగుఁడు.
8. నాయనా ! వడ్డించితిని.
9. ఆతఁడె కాటమరాజు సేనాని బ్రహ్మరుద్రయ్య.
10. మనుమసిద్ధి తిరిగి రాజ్యమును సంపాదించెను.
11. అల్లాయుద్దీను చిత్తూరుకోటను ముట్టడించెను.
12. పద్మిని జోహారు చేసెను.
13. వీరాబాయి అగ్బరును ఓడించెను.
14. శివాజీ మహారాష్ట్రరాజ్యమును స్థాపించెను.
15. ఔరంగజీబు దుర్మార్గుఁడు.

5వ పాఠము

భాషాభాగములు

1. నామవాచకములు

ఈ వాక్యములను జదువుము.

దమయంతి నలుని వివాహమాడెను.
అర్జునుఁడు రథము నెక్కి ద్వారకకుఁ బోయెను.
గంగానది హిందూదేశములో నున్నది.
హిందువులకు గోవు పవిత్రమగు జంతువు.

పైన గుర్తింపఁబడిన పదములు పరిశీలింపుఁడు, వానికిఁ గల యర్థము లేమి? అవి యన్నియును మనుష్యులయొక్కయు జంతువులయొక్కయు, స్థలములయు, నదులయు, వస్తువులయు నామములు. నామముఁ దెలుపునట్టి పదములను నామవాచకములని యందురు. వీనికే విశేష్యములని కూడ వ్యవహారము.

నామవాచక మనఁగా నొక మనుష్యుని యొక్కయును లేదా యొక స్థలము, లేక జంతువు, లేక వస్తువుయొక్కయును పేరును దెలుపు పదము.

ఉదా:

రాముఁడు	మదరాసు	కాగితము
సీత	బొంబాయి	కుర్చీ
	లండను	బల్ల
కృష్ణుఁడు	హిందూదేశము	పండు
మనుష్యుఁడు	ఆసియా	పుష్పము
బాలుఁడు	గుఱ్ఱము	పాలు
తండ్రి	సింహము	కూరలు
అన్న	ఏనుఁగు	పుస్తకము
తల్లి	కుక్క	బొమ్మ
బిడ్డ	గ్రద్ద	పర్వతము
దేశము	కాకి	నది

బెజవాడ చిలుక ఆకాశము
కలకత్తా కలము గాలి

ఇట్టి వన్నియు నామవాచకములు.

ఈ క్రింది వాక్యములలోని నామవాచకములను గుఱు తింపుము.

అభ్యాసము

1

జానకి చదువుచున్నది. ఆమె పాఠశాలకు రాలేదా? నేను బెజవాడకు వెళ్ళుచున్నాను. అచ్చటనుండి కూరగాయలు, పంచదార, తమలపాకులు, వక్కలు, తెచ్చిపెట్టుము. సీత, రాముఁడు, హరి, ప్రభాకరుఁడు రూపాయల నిచ్చిరి. మీరావును నమ్మితిరా? అది సరిగా పాల నిచ్చుటలేదు. గొల్లవాఁడు పెరుగు తెచ్చును. ప్రతి దినము వాఁడు గోపాలపురము నుండి వచ్చును.

2

అల్లాయుద్దీను జలాలుద్దీనును జంపి రాజ్యముగడించెను. హిందువులను మిక్కిలి ద్వేషించెను. ఓరుగల్లు, చిత్తూరు రాజ్యములపై దండెత్తెను. హిందువులు మహమ్మదీయులు ఘోరముగాఁ బోరిరి. రక్తము కాల్వలు గట్టెను. రాజు మూర్ఖుఁడైనచో జనులకు క్షేమము కలుగునా? అగ్బరు ప్రజలను దయతోఁ బాలించెను. కవులను పండితులను పోషించెను.

2. సర్వనామములు

మహాత్మా గాంధీ సత్యాగ్రహము చేసెను.
మహాత్మా గాంధీ అహింసావ్రతము నవలంబించెను.
మహాత్మా గాంధీ విదేశవస్తువులను బహిష్కరించెను.

పై వాక్యములు చదివితివా ?
అన్నింటియందును గర్త యేది ?
'మహాత్మా గాంధీ' యను పదము.

మనము వాడుకలో మూఁడు వాక్యము లిట్లు చెప్పుదుమా ? ఒకే నామవాచకము వెంటవెంటనే చెప్పవలసిన యెడల నేమి చేయుదుము ?

ఆ నామవాచకము మనుష్యుని పేరైనచో, అతఁడు లేక వాఁడు, ఆయన అనియు స్త్రీ పేరైన 'ఆమె' యనియును, జంతువు వస్తువుల పేళ్లైన అది, అవి యనియు వాడుదుము. ఇట్టివి సర్వనామము లనఁబడును.

నామవాచకములకు బదులుగా వాడఁబడునవి సర్వనామములు.

ఉదా : నేను మేము మనము
నీవు మీరు తమరు

వాఁడు వారు

ఆమె

అది అవి

ఎవఁడు } ఎవరు
ఎవతె }

ఏది ఏవి

అనునవి సర్వనామములు.

ఈ క్రింది వాక్యములలోని సర్వనామములను గుర్తింపుము.

1. నే నొక యేనుఁగును జూచితిని.
2. అది మిక్కిలి పెద్దజంతువు.
3. నీ వెన్నఁడు దానిని జూడలేదా ?
4. నేను చూడలేదు.
5. వాఁడు వచ్చెనా ?
6. ఎవఁడును రాలేదు.
7. ఆమె చదివెనా ?
8. ఎవరు చదివిరి ?
9. మేము వెళ్ళెదము.
10. మీరు వెళ్ళవద్దు.

3. వి శే ష ణ ము లు

ఇది యందమైన పటము

వాడు తెలివిగల బాలుఁడు

హిమాలయములు ఎత్తయిన పర్వతములు

ఇవి నాలుగు పుస్తకములు

నన్నయభట్టు గొప్ప పండితుఁడు

పై వాక్యములలో గుర్తింపబడిన పదముల ఉపయోగ మేమి ?

అవి వరుసగా పటము, బాలుఁడు, పర్వతములు, పుస్తకములు, పండితుఁడు అను నామవాచకముల గుణ విశేషములను దెలుపుచున్నవి.

ఇట్టివానిని విశేషణము లందురు

విశేషణము లన నేమి ?

నామవాచకముల గుణ విశేషములను దెలుపు పదములు విశేషణములు.

ఈ క్రింది వాక్యములలోని విశేషణములు గుర్తింపుము.

1. సీత గుణవంతురాలగు స్త్రీ.
2. ఆమె మెన్నో విద్యలు నేర్చెను.

3. అచ్చుటం జాల పుస్తకము లున్నవి.
4. ఇది యెఱ్ఱని పుష్పము.
5. నిమ్మకాయ పుల్లని పండు.
6. హరిశ్చంద్రుఁడు సత్యవంతుఁ డగు పురుషుఁడు.
7. వీఁడు గ్రుడ్డి మనుష్యుఁడు.
8. నైలు పొడవైన నది.
9. విజయవాడ ప్రసిద్ధమైన పట్టణము.
10. పట్టాభి ప్రతిభగల పురుషుఁడు.

అ భ్యా స ము

ఈ క్రింది వాక్యములలోని సర్వనామ, నామవాచక, విశేషణములను గుర్తింపుము.

1. దశరథుఁడు అయోధ్యను పాలించుచుండెను.
2. ఆయనకు కౌసల్య, కైక, సుమిత్ర అను ముగ్గురు భార్యలు.
3. వారికి శ్రీరాముఁడు, భరతుఁడు, లక్ష్మణుఁడు శత్రుఘ్నుఁడు అను కుమారులు కలిగిరి.
4. వారు మిక్కిలి గుణవంతులు.
5. శ్రీరాముఁడు ఆ కుమారులలో పెద్దవాఁడు.
6. అతఁడు కౌసల్యకొడుకు

7. రాముఁడు శివునివిల్లు విఱిచి సీతను పెండ్లాడెను.
8. ఆమె రామునికి తగిన సతి.
9. తండ్రిమాట నిలుపుటకు రాముఁడు అడవికిఁ బోయెను.
10. రావణుఁడు మొదలగు రాక్షసులను, చాలమంది దుర్మార్గులను అతఁడు వధించెను.
11. రాముని కథకు రామాయణము అని పేరు.
12. రామాయణము తెలియని హిందువుఁడు లేఁడు.

6 వ, పాఠము

భాషాభాగములు.

5. క్రియ లేక ధాతువు

ఈ క్రింది వాక్యములను జదువుము.

1. నేను చదువుదును.
2. నేను చదువుచున్నాను.
3. నేను చదివితిని.
4. మీరు చదువుదురు.
5. వారు చదివిరి.

పై వాక్యములలో గీతలు గీయఁబడిన పదములు చేయు పని యేమి ? అవి యొకపనిని జరిగినట్లు తెలియఁజేయుచున్నవి.

౦ జరుగుచున్న పని యేమి? చదువుట. ఇట్లు ఈ పదములు చదువుటయను నొక క్రియను జెప్పుచున్నవి. కాఁబట్టి వీని నేమని చెప్పుదుము? క్రియాపదములు లేక క్రియలు అని. అయితే యీ క్రియలన్నియు నొకేరూపమున నున్ననా? 'చదువు' అన్నంతవరకు ఒకటిగానుండి మిగిలినవి కర్తనుబట్టియేవో కొన్ని మార్పులను బొందుచున్నవి. అర్థములో నొకే విషయమును జెప్పునప్పటికిని గర్తనుబట్టి కాలమునుబట్టి, వాని రూపములలో, నిట్టి భేదము కలుగుచున్నది. ఇందువలన మన కేమి తెలిసెను? ఒకే పదము క్రియార్థకమైనను ఉపయోగమునుబట్టి మార్పును బొందు నని. ఇట్టివానిని ధాతువు, లందుము. ధాతువు, క్రియా పదము ఒక్కటి గాదు.

అనఁగా ధాతువునకుఁ గ్రియాపదమునకు భేద మేమి?

ధాతువునుండి క్రియాపదము పుట్టును.

ధాతువు ఒక పనిచేయుటను లేక జరుగుటను లేక స్థితిని తెలుపును. విను, పోవు, వచ్చు, నడచు, ఆడు, తిరుగు, తిను, త్రాగు, పరుగెత్తు, ఉండు, బ్రదుకు ప్రవహించు మొదలగున వన్నియు ధాతువులే.

ఈ క్రింది వాక్యములలోని ధాతువులు గుర్తింపుము. క్రియాపదము లేవో తెలుపుము.

(1) నేను పద్యమును పాడుదును. (2) అతఁడు చదువఁడు. (3) ఈమె వ్రాయఁగలదు. (4) కృష్ణుఁడు పరుగెత్తు

చున్నాఁడు. (5) మాధవుఁడు వచ్చెను. (6) సీత ఆటలాడు చున్నది. (7) మీరు పాఠము బోధించుచున్నారు. (8) మేము వ్యాకరణము నేర్చుకొనుచున్నాము.

గమనిక – తెలుఁగుభాషలో ధాతువులు ఉకారాంతములై యుండును. ధాతువునకే క్రియ యని వ్యవహారము.

5. క్రియా విశేషణము

ఈ క్రింది వాక్యములు చదువుము.

1. దక్షిణపుగాలి నెమ్మదిగా వీచెను.
2. అతఁడు త్వరగా పరుగెత్తుచున్నాఁడు.
3. నేను చాల శ్రద్ధగాఁ జదువుచున్నాను.
4. వాఁడు మిక్కిలి మంచి బాలుఁడు.
5. గులాబి ఎంతో అందమైన పుష్పము.

పై వాక్యములలో గుర్తింపఁబడిన పదములు ఏమిచేయు చున్నవి? అవి క్రియాపదములకు, విశేషణములకు విశేషమగు నర్థము నిచ్చుచున్నవి. వీనిని క్రియావిశేషణము లందురు. మొదటివాక్యముఁ జదువుము దక్షిణపుగాలి నెమ్మదిగా వీచెను. 'వీచెను' అను క్రియకుఁగల యర్థమునకు, నెమ్మదిగా అను పదమువలనఁగదా విశేషార్థము కన్పించుచున్నది. ఇట్లే త్వరగా పరుగెత్తుచున్నాఁడు మొదలయినవి. నేను చాల శ్రద్ధగాఁ జదువుచున్నాను.

అనుటలో 'చాల' అనుపద మేమిచేయుచున్నది?

శ్రద్ధగా అను క్రియావిశేషణమును వివరించుచున్నది.

అనఁగా క్రియావిశేషణము మఱియొక క్రియావిశేషణమునుగూడ వర్ణించు నన్నమాట. ఇప్పుడు క్రియావిశేషణ మనఁగా నేమందుము?

క్రియావిశేషణము ఒక క్రియనుగాని, విశేషణమును గాని, మఱియొక క్రియావిశేషణమునుగాని, వర్ణించును.

బాగుగా, చక్కగా, మొదలగునవి క్రియావిశేషణములు.

౬. అవ్యయములు

ఈ క్రింది వాక్యములు చదువుము

1. ఆహా! ఈ మృగ మెంత యందముగా నున్నది.
2. ఔరా! వాఁ డెంతపని చేసినాడు.
3. రాముఁడు మఱియు కృష్ణుఁడు వచ్చిరి.
4. బల్ల మీఁద పుస్తకము ఉన్నది.

ఇందు గుర్తింపఁబడిన పదములు ఏ భాషా భాగములో చెప్పఁగలవా? ఇవి నామవాచకములా? క్రియలా? విశేషణములా? కాదు — సర్వనామములు గాదు. క్రియావిశేషణములును గాదు. ఇవి అవ్యయములు.

నామవాచక సర్వనామ, విశేషణ, క్రియా, క్రియా విశేషణములలో నెందును జేరని వానిని అవ్యయము లందురు.

ఓహో, ఆఁ, బలే, కాని, ఇంకను, మఱియును, ఇట్టి వన్నియును అవ్యయములు.

ఈ క్రింది వానిలోని పదములు ఏ భాషాభాగములో ఈ క్రింద నీయఁబడిన పట్టిక ప్రకారము చూపుము.

వాక్యముల వరుససంఖ్య	నామవాచకము	సర్వనామము	క్రియ	విశేషణము	క్రియావిశేషణము	అవ్యయము

1

1. సీత జనకుని పుత్త్రిక.
2. ఆమె చాల సౌందర్యవతి.
3. రాముఁడు మిధిలకు వచ్చెను.
4. శివధనుస్సును రాముఁడు విఱిచెను.
5. సీత రాముని వివాహమాడెను.
6. అతఁడు మిక్కిలి పరాక్రమశాలి.
7. దశరధుఁడు చాల నానందించెను.
8. సీతాకళ్యాణము నేను వింటిని.

2

1. మేము హిందీభాష నేర్చుకొనుచున్నాము.
2. ఇది జాతీయ భాష కదా!
3. ఇతఁడు శ్రద్ధగల విద్యార్థి.
4. వసుంధర యెక్కడ నున్నది?
5. బళే! రేపు మాకు సెలవఁట!
6. సరే వెళ్లి వచ్చెదను.
7. కటకటా! దారిద్ర్యము బాధాకరము గదా!
8. రాజసింహుఁడు చిత్తూరును పాలించెను.
9. ఆశ్వయుజ మాసము హాయిగా నుండును.
10. దసరా పండుగకు ఇంటికిఁ బోయెదను.

7 వ, పాఠము

నామవాచకములు

వాచకము

వసుంధర వచ్చుచున్నది.

ప్రభాకరుఁడు వచ్చుచున్నాఁడు.

పై వాక్యములలోని క్రియాపదము లొకే విధమున నున్నవా? లేవు.

ఆ రెంటికిని అర్థభేదమున్నదా? లేదు ధాతుప్రమాణెనా? మారలేదు. భేద మెందువలన వచ్చినది? వసుంధర స్త్రీ వాచకము గావున 'వచ్చుచున్నది' అనియును, ప్రభాకరుఁడు పురుష వాచకము గనుక వచ్చుచున్నాఁడు అనియుఁ గ్రియాపదములు మారినవి. దీనినిబట్టి నామవాచకములలో స్త్రీ వాచకములు, పురుష వాచకములు నని భేదముండు నని తెలిసినది.

పలక పగిలినది.

ఈ గుర్తింపబడిన పదము స్త్రీ వాచకమా? పురుష వాచకమా? ఈ రెండునుగాదు. పలకకు ప్రాణము లేదు గనుక ఈ వివక్షతయే రాదు.

గుఱ్ఱము మేయుచున్నది.

ఈ 'గుఱ్ఱము' అను పదము ఏ వాచక మగును? ఇది కూడ పలకవంటిదే. మగగుఱ్ఱము నైనను

'గుఱ్ఱము మేయుచున్నాఁడు' అందుమా?

అనము. ఇప్పుడు ఈ స్త్రీపురుష వాచక విభేదముతో నామవాచకముల నెట్లు విభజింపవచ్చును?

1. మహద్వాచకము (పుంలింగము)
2. మహతీవాచకము (స్త్రీలింగము)
3. అమహద్వాచకము (నపుంసకలింగము)

అని తెలుఁగులో వాచకము మూఁడువిధములు.

బిడ్డ, వ్యక్తి—ఈపదములు ఇందులో నే తెగకుఁ జెందును? అమహద్వాచకము లనియే చెప్పవలెను.

ఇవి స్త్రీ పురుష విక్షత కలిగియున్నను ఈ శబ్దములవలన నిర్ణయించుటకు వీలులేదు. కనుక నివి అమహద్వాచకములే అగును. ఆంగ్లములో నిట్టి వానిని సామాన్యవాచకముగాఁ జెప్పుదురుగాని తెలుఁగులో అమహద్వాచకములుగనే చెప్పఁబడును. మహద్వాచకములు పురుషవాచకము లనియు మహతీ వాచకములు స్త్రీ వాచకము లనియు అమహద్వాచకములు జంతుజడవాచకము లన్నియు నగుననియు గమనింపుము.

అ భ్యా స ము

ఈ క్రింది వాక్యములలోని నామవాచకముల వాచకములను గుర్తింపుము.

1. ఈ వనములో పుష్పములున్నవి.
2. తుమ్మెదలు మకరందమును గ్రోలుచున్నవి.
3. రాజ్యలక్ష్మి తమ్మునితో వచ్చెను.
4. సూర్యుఁ డప్పుడే అస్తమించెను.
5. చంద్రుఁడు తూర్పున ఉదయించెను.
6. వెన్నెల బాగుగా ప్రకాశించెను.
7. మా అక్కయును అన్నయును వచ్చిరి.
8. సీత గ్రామములో లేదు.

8 వ, పాఠము

వచనము

మనుష్యుఁడు పరుగెత్తెను.

మనుష్యులు పరుగెత్తిరి.

పై వాక్యములలో గీతలు గీయబడిన పదములలోఁగల భేదమేమి?

'మనుష్యుడు' అను పదము ఒక్కనినే తెలుపును.

మనుష్యులు అను నామవాచకము వారు (బహు మనుష్యులు) ఒక్కనికంటె నెక్కువమంది యున్నారనియుఁ దెలుపును. ఇందువలన నామవాచకములకు ఒక్కటిని తెల్పునపుడుండు రూపము ఒకటికంటె నెక్కువ తెల్పునపుడు కొంఁచిగా మారు నని తెలిసినది.

ఒక్కటిని తెల్పునది ఏకవచనము.

ఒకటికంటె నెక్కువను తెల్పునది బహువచనము.

అని రూపభేదము వచ్చును. ఈ రూపభేదము ఎట్లుండునో చూడుము.

పుస్తకములు కొంటిని.

ఏనుఁగులు ఉపయోగకరములగు జంతువులు.

బాలికలు పాడిరి.

ఈ గీతలు గీయబడిన పదములన్నియు బహువచనములే. వీనికి ఏకవచనము లెట్లుండును? పుస్తకము, ఏనుఁగు, బాలిక.

బహువచనములో వీనికి వచ్చిన మార్పేమి ?

మార్పేమియును లేదుకాని 'లు' అను ప్రత్యయము మాత్రము చేరినది.

ఏకవచనమునకు 'లు' చేర్చినచో బహువచనము అగుచున్నది.

కాకి — ఇది యే వచనము. ఏకవచనము. దీని బహువచనమేమి ? కాకులు. బహువచనములోనికి వచ్చినపుడు కాకి అను పదము ఎట్టిమార్పు పొందినది. బహువచన ప్రత్యయమైన 'లు' చేరుటేగాక కాకి అను పదములో చివరగల 'కి' అను నక్షరము 'కు'గా మారినది. అనగా ఆ పదము చివరం గల 'ఇ'కారము ఉకారమైనది.

ఈ పదములకుం గల్గు మార్పులనుకూడ గమనింపుము.

ఏక.	బహు.
కవి	కవులు
చవి	చవులు
పని	పనులు
హరి	హరులు
బడి	బడులు

ఇందువలన మనము గ్రహించిన దేమి ?

(ఇకారాంతములయిన పదములకు బహువచన ప్రత్యయమైన 'లు' చేరునపుడు, ఆ ఇకారాంతశబ్దము ఉకారాంతమగును.)

ఈ క్రింది శబ్దములు బహువచనములో నెట్టి మార్పులు పొందుచున్నవో గమనింపుము.

ఏక	బహు
తాయి	తాలు
వ్రాయి	వ్రాలు
రేయి	రేలు
మీను	మీలు
చేను	చేలు

ప్రతి పదముయొక్క చివరి యక్షరము పోయి దాని స్థానమున ‘లు’ వచ్చుచున్నది.

మీను చేను మొదలగు శబ్దములకు బహువచన ప్రత్యయమగు ‘లు’ చేరు నపుడు తుదియక్షరము లోపించును.

మీసలు, చుట్టలు మొదలగు పదముల యేకవచనము లేమి ? మీసము, చుట్టము.

కొన్ని పదములకు ‘లు’ చేరునపుడు చివరియక్షరము లోపించి యొక రూపము లోపించక యొక రూపము వచ్చును.

అ భ్యా స ము

ఈ క్రింది నీయబడిన వానిలో ఏకవచనమునకు బహువచనము, బహువచనమునకు ఏకవచనమును వ్రాయుము,

బుద్ధి, గురువు, లక్ష్మి, శౌరి, విష్ణుఁడు, అమరులు, కలములు, వీరులు, కొలను, వేలు, పాలు, కందులు, వరి, పెసర, కంది, జొన్నలు.

అభ్యాసము

ఈ క్రింది వాక్యములలోని కర్తలలో ఏకవచనములను బహువచనములుగను బహువచనములు ఏకవచనములుగను మార్చి వాక్యములు సరిచేయుము.

1. సైనికుఁడు యుద్ధము చేసెను.
2. రాజులు మంచివారైనచో దేశము బాగుపడును.
3. బాలుఁడు చదువు శ్రద్ధగా నేర్చును.
4. కవి సంఘమును తరింపజేయును.
5. మహమ్మదీయులు ఖురాను చదువుదురు.
6. మా చేను బాగుగా పండినది.
7. మీలు నీటియందే బ్రతుకును.
8. గోపాలుఁడు కృష్ణుఁడగునా?
9. హిమగిరి మంచుతో నిండియున్నది.
10. ఆలకు తిన్నది పుష్టి.
11. గురుఁడు దయాపరుఁడు.
12. దాది గృహలక్ష్మి కాదుగదా?
13. నీవు మా యింటికి రమ్ము.
14. నేను సినీమాలకు పోను.
15. చుట్టలు తినఁజేరిన యిల్లు సురసురమని మండును.

9 వ, పాఠము

విభక్తులు

రాముఁడు వచ్చెను.

నేను రామునిఁ జూడలేదు.

ఇది రామునియొక్క పుస్తకము

పై మూఁడు వాక్యములు నే నామవాచకముపై నాధార పడియున్నవి ?

'రాముఁడు' అను నామవాచకముపైనే యాధార పడినవి.

కాని యీపదము మూఁడు వాక్యములలో మూఁడు మార్పులను పొందినది.

ప్రతిచోటను 'రాముఁడు' అనియే యెందులకు వాడ లేదు.

మొదటి వాక్యములో 'రాముఁడు' కర్తృపదము.

రెండవ వాక్యములో 'రామునిఁ' కర్మ.

మూఁడవ వాక్యములో 'పుస్తకము' అను నామ వాచకముతోఁగల సంబంధమువల్ల మార్పు వచ్చినది.

ఇట్లు నామవాచకమునకు వాక్యములోఁగల స్థానమును బట్టి దానికిఁ గొన్ని మార్పులు వచ్చును. నామవాచకము యొక్క స్థానము తెలుపునదే.

విభక్తి.

విభక్తి చేయునని యేమి ?

(విభక్తి నామవాచకమునకు వాక్యమునందుఁగల స్థానమును లేక సంబంధమును తెలుపును.

విభక్తు లెనిమిది విధములు.

1. ప్రథమావిభక్తి
2. ద్వితీయావిభక్తి
3. తృతీయావిభక్తి
4. చతుర్థీవిభక్తి
5. పంచమీవిభక్తి
6. షష్ఠీవిభక్తి
7. సప్తమీవిభక్తి
8. సంబోధన ప్రథమావిభక్తి

ఏ విభక్తివలన నేయే మార్పులు నామవాచకమునకు వచ్చునో పైపాఠమునఁ దెలిసికొనఁగలరు.

అ భ్యా స ము

ఈక్రింది వాక్యములలో నామవాచకములకు వాక్యము నందుఁగల సంబంధము తెలుపుటకు వచ్చు వర్ణకముల గుర్తింపుము.

ప్రభాకరుఁడు నడచెను.
ఛాయ ప్రభాకరుని వివాహమాడెను.
ప్రభాకరునిచేత లోకము వెల్గింపఁబడెను.
పద్మిని ప్రభాకరునికొఱకుఁ జూచెను.
ప్రభాకరునికంటె మిత్రుఁడు లేఁడు.
ఇది ప్రభాకరుని యొక్క తేజస్సు.
ప్రభాకరునియందు నాకు మిక్కిలి యనురాగము.
ప్రభాకరా ? నీకిదే నమస్కారము.

10 వ, పా ఠ ము

విభక్తులు - ప్రత్యయములు

శివుఁడు ఆద్యుఁడు
చదువులు శివునిఁ జెల్పును.
శివుని చేత మేలొందుము.
శివుని కై వాక్పూజలు చేయుదును.

శివుని వలన బ్రహ్మాండములు పుట్టును.

శివునికి ఏ దేవులు సమానులు.

శివుని యందు నా భావము నిల్చును.

శివా! కుమార గిరినాథా! చంద్రచూడామణీ!

ఒక్క శివుఁడు అను పదమునకు, స్థాన భేదమునుబట్టి యెన్నిరకముల ప్రత్యయములు చేరినవో, చూచితివా? శివుఁడు కర్త. రెండవ వాక్యములోని శివుని అనునది కర్మ. ఇట్లు పదు సగా నెనిమిది రూపముల ప్రత్యయములు స్థాన భేదములనుబట్టి అర్థము ననుసరించి చేరుచున్నవి.

కర్తగా నున్న పద మెప్పుడును ప్రథమావిభక్తి. కర్మ ద్వితీయా విభక్తి. క్రియాపదముయొక్క అర్థమును విస్తరింపఁ జేయుటకు నామవాచకము క్రమముగా చేత, కై, వలన, కు, అందు, ఆ మొదలగు ప్రత్యయములతో కూడుచున్నవి. ఈ స్థాన విశేషములు తెలుపునవే విభక్తులు. ఆ విభక్తులకు వచ్చు ప్రత్యయములే విభక్తి ప్రత్యయములు. విభక్తులు, ప్రత్యయములు ఈ క్రింద నియఁబడినవి.

విభక్తులు	ప్రత్యయములు
ప్రథమా	డు, ము, వు, లు,
ద్వితీయా	నిన్, నున్, లన్, కూర్చి, గురించి
తృతీయా	చేతన్, చేన్, తోడన్, తోన్.
చతుర్థీ	కొఱకున్, కై.

పంచమీ	వలనన్, కంటెన్, పట్టి
షష్ఠీ	కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్
సప్తమీ	అందున్, నన్
సంబోధనప్రథమా	ఓ, ఓయి, ఓరి, ఓసి.

శివ ఆద్య—అనగా అర్థము పూర్తి యగునా? కాదు. శివ ఆద్య అను నామవాచకములకు సంబంధము తెలిసెనా? తెలియదు. ఇందు శివ కర్తగా (ప్రథమావిభక్తిలో) నున్నది. ఆద్య దానిననుసరించిన విశేషణము ప్రథమావిభక్తి ప్రత్యయమగు 'డు' దీనికి చేరి శివ + డు—శివుఁడు, ఆద్య + డు—ఆద్యుఁడు నని యైనది. ద్వితీయావిభక్తిలో 'ని' వర్ణకము వచ్చినది. ఇట్లే నామవాచకములకు గల పరస్పరసంబంధము తెల్పునవే విభక్తి ప్రత్యయములు అనఁబడును.

అభ్యాసము

1

ఈ క్రింది వాక్యములలోఁగల ప్రత్యయము లే విభక్తికిఁ జెందినవో తెలుపుము.

1. కృష్ణుఁడు వసుదేవునియొక్క కుమారుఁడు.
2. బాల్యమున అతఁడు వ్రేపల్లెయందుఁ బెరిగెను.
3. కంసుని కృష్ణుఁడు వధించెను.
4. తల్లిదండ్రులతో కలసికొనెను.

5. ధర్మముకొరకు పాటుపడెను.
6. కృష్ణునివలన సాధువులు రక్షింపఁబడిరి.
7. ఆయనకు సమానుఁడగు దేవుఁడు లేఁడు.
8. ఓ కృష్ణా! నీ చరిత్రము భాగవతము.

అ భ్యా స ము

2

ఈ క్రింద నీయఁబడిన పదసమూహములలోని నామవాచకములకు తగు ప్రత్యయములు చేర్చి వాక్యములు వ్రాయుము.

1. రాముడు కలము వ్రాసెను.
2. నీవు కుక్క కొట్టితివి.
3. శివు గొప్ప దేవు.
4. సత్య జయము.
5. ఆవు పొలము మేయుచున్నవి.
6. గాంధీజీ అహింస ప్రాణములు బలిపెట్టెను.
7. గాంధి ధర్మము నిలిపెను.
8. భారతదేశము చాలమంది పేద లున్నారు.
9. కాళిదాసు గొప్పకవి లేఁడు.
10. రాముడు ఇల్లు అక్కడ నున్నది.

11. కృష్ణుండు ఈ పుస్తక ఇమ్ము.

12. అహింస ధర్మము లన్నిటి ముఖ్యము.

13. అభిమన్యుండు అర్జునుండు కుమారుండు.

14. రాముండు ఇటు రా.

15. లక్ష్మీ వచ్చితివా?

11వ పాఠము

సర్వనామములు

పురుషము

కృష్ణా! నేను మదరాసునకు వెళ్ళుచున్నాను.
నీవు మాధవుని రమ్మని చెప్పుము.
అతండు కూడ నాతో వచ్చును.

ఈపై గుర్తింపఁబడిన పదములు ఏ భాషాభాగములు? సర్వనామములు.

ఇవి యేనామవాచకములకు బదులుగా నుపయోగింపబడెను.

ఎవఁడు మాటలాడుచున్నాఁడో వాఁడు తన పేరు చెప్పక 'నేను' అని చెప్పుచున్నాఁడు.

ఎదుటనున్న కృష్ణునితో మాటలాడు చున్నందున, ఆ యెదుట నున్నవాని పేరునకు బదులు 'నీవు' అని చెప్పెను. 'అతఁడు' అనునది యింకొకఁడైన మాధవునిగూర్చి కృష్ణునితోఁ జెప్పుచున్నందున. 'మాధవుఁడు' అను నామవాచకమునకు బదులుగా నుపయోగింపఁబడిన సర్వనామము.

ఇప్పుడు సర్వనామము లెన్నిరీతులుగా నుపయోగింపఁ బడుచున్నవి?

మూఁడు రీతులు.

అవి యేవి?

1. తన్నుగురించి తాను చెప్పునపుడు ఉపయోగింపఁబడు సర్వనామము ఉత్తమపురుషము.
2. ఎదుట నున్నవాని నామమునకు బదులు ఉపయోగించు సర్వనామము మధ్యమపురుషము.
3. మాటలాడు కొనుచున్న యిద్దఱు; ఇంకొకని పేరునకు బదులుగా వాడు సర్వనామము ప్రథమపురుషము. దీనినే యిట్లు చెప్పుదురు.

తన్ను ఉత్తమ, ఎదుట మధ్యమ, ఎక్కడెక్కడో ప్రథమ.

నేను, మేము, మనము, తాను, తాము ఉత్తమపురుష సర్వనామములు.

(నీవు, మీరు, తమరు, తాము మధ్యమపురుష సర్వనామములు.)

(వాడు, ఆమె, అది, అతడు, ఆయన, వారు, అవి, ఇవి, ఇతడు, వీడు, ఈమె, ఇవి ప్రథమపురుష సర్వనామములు)

వా చ క ము

వాడు నడచుచున్నాడు

ఆమె వచ్చుచున్నది.

అది అందమైన పటము

ఈ గుర్తింపబడిన పదములు సర్వనామములు.

వాడు నడచుచున్నాడు అని చెప్పినపుడు, 'ఆమె వచ్చుచున్నాడు' అనగూడదా?

కూడదు. 'వాడు' మహద్వాచక నామవాచకమునకు బదులుగను, ఆమె మహతీవాచక నామవాచకమునకు బదులుగను ఉపయోగింపబడెను.

దీనివలన నీ వేమని గ్రహింతువు?

నామవాచకమునకు వలెనే సర్వనామములకును వాచక భేదము ఉన్నది.

అట్లయిన 'అది' అనునది యే వాచక మగును?

పటమునకు బదులుగా నుపయోగింపఁబడెను గనుక నది అమహద్వాచకము.

నేను ధనవంతుఁడను – నేను ధనవంతురాలను.

పై రెంటిలోను నేను అను సర్వనామమే కర్తగా నున్నది. రెంటిలోను నొక్కే వాచక మున్నదా?

లేదు. ఒకచోట మహద్వాచక సర్వనామము నొక చోట మహతీవాచకము నైనది.

నేను వచ్చుచున్నాను. ఇచ్చట నేను ఏవాచకమగును. రెండును గావచ్చును.

(నీవు ఆడుచున్నావు ఇందలి నీవు గూడ నిట్టిదే కనుక, నేను, నీవు, మేము, మీరు, వారు, అనునట్టి సర్వనామములు ఉభయ వాచకములు అగును.) ఉభయ వాచకము లన నేమి? ఉభయ వాచకము లనగా, (మహన్మహతీ) వాచకములు రెంటికిని వర్తించు సర్వనామములు.

ఈ క్రింది వాక్యములలోని సర్వనామముల వాచకము గుర్తింపుము.

1. అతఁడు మంచి బాలుఁడు.
2. ఆమె శ్రీరాముని భార్య.
3. అది మా నివాసస్థలము.

4. నేను రేపు ఇచ్చుటకు రాను.

5. మీరు వెళ్లుచున్నారా ?

6. వారు అతనితో గలసి వచ్చిరి.

7. ఎవఁడు విద్యలేక రాణించును ?

8. ఇది ఉత్తమ పుస్తకము

12 వ పాఠము

సర్వనామములు—వచనము

వారు వచ్చిరి

వాఁడు వచ్చెను

నేను చదువు చుంటిని

మీరు వినుచున్నారు

మేము ఇండ్లకు పోయెదము

పై వాక్యములలో సర్వనామముల గమనింపుము.

'వారు వచ్చిరి, వాఁడు వచ్చెను' క్రియాపదము లొక్కే రీతి నున్నవా ? లేవు - ఒకటి బహువచనములోను, ఒకటి యేక వచనములోను నున్నవి.

ఏక వచనములో నున్న సర్వనామ మేది ?

వాఁడు, బహువచనమున నున్న దేది ?

వారు ఇందువలన నామవాచకముల రీతిగా సర్వనామములకుఁ గూడ వచన భేదమున్న దని తెలియుచున్నది.

ఏ క	బ హు
నేను	మేము, మనము
తాను	తాము
నీవు	మీరు, తమరు
వాఁడు, అతఁడు, ఆయన, ఆమె	వారు
ఇతఁడు, వీఁడు, ఈమె	వీరు
అది	అవి
ఇది	ఇవి
ఎవఁడు, ఎవతె	ఎవరు
ఏది	ఏవి

శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయము
కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా ని
విభాగము ....
విభాగ సంఖ్య ....

ఇట్లు సర్వనామముల వచన భేదము గుర్తింపుము

విభక్తులు

నీవు వచ్చితివా?

నిన్నుచూచి చాలదినము లైనది.

నాతో గలసివత్తువా?

నీ కొఱకుఁ గనిపెట్టుకొని యున్నాను.

అతనికంటె గొప్పవాఁడు లేడు.

నీ యొక్క ఉనికి యెక్కడఁ

నీ యందు చాల ప్రజ్ఞయున్నది.

ఈగుర్తింపఁబడిన ప్రత్యయముల నేమందురో చెప్పుము?

ఇవి విభక్తి ప్రత్యయములు.

విభక్తి ప్రత్యయము లెందుల కుపయోగించబడినవి?

నామవాచకములకేకాక, సర్వనామములకుఁగూడఁ గల పరస్పరసంబంధము తెలుపుటకై అని తెలియుచున్నవి.

ఈ విభక్తిప్రత్యయిములు క్రమముగా నీ పద్యమున నున్నవి చూడుము.

నీ వాద్యుండవుఁ, నిన్నుఁ జెల్వుఁ జదువుల్

నీ చేత మేలొందె నీ

కై వాక్పూజ లొనర్తు నీ వలన బ్ర

హేరండావళులఁ బుట్టు నీ
కే వేఁబ్బల్ సగ యగ్య దైవభజనం
జే నోళ్ల నీయఁదు మ
ద్భావం బందఁదగుఁగా సమారగిరినా
థా! చంద్రచూడామణీ!

13 వ, పాఠము

నామ, సర్వనామముల విభక్త్యంత రూపములు

1. నామవాచకములు

ఈ క్రింది పదములు గమనింపుము.

రాముఁడు, హరి, గురువు, సీత, లక్ష్మి, వధువు, కలము.
ఇవి యన్నియు నే విభక్తిలో నున్నవి?

ప్రథమా విభక్తిలోనే యున్నవి.

ప్రథమావిభక్తి ప్రత్యయము లేవి? డు, ము, వు, లు,

కొన్ని పదములకు డు, కొన్నిటికి ము, వు, లు చేరినవి.
కొన్నిటికి అసలు చేరనే లేదు. ఎందువలన?

వాని తుదియక్షరము లన్నియు నొకే యచ్చుతో గలసిలేవు.

రామశబ్దమునకుఁ జేరిన ప్రత్యయము 'డు' గురుశబ్దమునకు 'వు' చేరినది.

ఈ భేద మేల గల్గినదో గమనింపుము.

'రామ' అన్నప్పుడు అకారాంత శబ్దము 'గురు' అన్నప్పుడు ఉకారాంతముగను శబ్దము లున్నవి. 'హరి' ఏ యచ్చుతో నంతమగుచున్నది? ఇకారముతో. కాబట్టి కొన్ని శబ్దములు అకారాంతములు, కొన్ని ఇకారాంతములు, కొన్ని ఉకారాంతములుగను ఉన్నవి.

సీతా – ఆకారాంత స్త్రీవాచక శబ్దము తెలుగులో సీత యైనది. ఇదియును ప్రథమావిభక్తి. ఇట్లు ఏ శబ్దములకు ఏ పత్యయములు ఎట్లు చేరునో తెలిసికొనవలసి యున్నది. ఈ దిగువనీయఁబడిన రీతులు పరిశీలింపుము.

రామ – అకారాంత మహద్వాచక శబ్దము.

విభక్తి	ఏక	బహు
ప్రథమా	రాముఁడు	రాములు
ద్వితీయా	రామునిన్	రాములను
తృతీయా	రామునిచేతన్	రాములచేతన్
చతుర్థీ	రామునికొఱకున్	రాముల కొఱకున్
పంచమీ	రాముని వలనన్	రాముల వలనన్

షష్ఠీ	రామునియొక్క	రాములయొక్క
సప్తమీ	రామునియందున్	రాములయందున్
సంబోధన	ఓ రామా !	ఓ రాములారా !

కృష్ణ, గోవింద ప్రభాకర మొదలగు శబ్దములు అకారాంత మహద్వాచకములు.

అకారాంత శబ్దముల యేకవచనమున తృతీయా విభక్తి నుండి 'ని' అను ప్రత్యయమును, బహువచనమున 'ల' అను ప్రత్యయమును చేరును.

కవి—ఇకారాంత మహద్వాచకము

	ఏక	బహు
ప్ర. వి.	కవి	కవులు
ద్వి.	కవినిన్	కవులను
తృ.	కవి చేతన్	కవుల చేతన్

ఇంక మిగిలిన విభక్తులలో ఏకవచనము 'ని' వర్ణకము రాదు. బహువచనమున 'ల' మాత్రము వచ్చును.

హరి, రవి మొదలైనవి ఇకారాంత మహద్వాచకములు. సంబోధనములో ఈ కారాంతము లగును.

శంభు – ఉకారాంత మహద్వాచకము.

	ఏక	బహు
ప్ర	శంభువు శంభుఁడు	శంభులు
ద్వి	శంభునిన్	శంభులన్
సంబో	శంభూ !	శంభులారా !
ధన్ ప్రథమా	శంభుఁడా!	

గురు, విష్ణు మొదలైనవి ఉకారాంత మహద్వాచకములు. ఇవి సంబోధనలోని ఊకారాంతము లగును.

గృహము	కలము	ఋణము
ధనము	వనము	భయము

మొదలయినవి యమహద్వాచకములు. వీనికిఁ బ్రథమా విభక్తిలో మువర్ణము చేరును. వీని విభక్తి రూపములు

గమనింపుము

విభక్తి	ఏక	బహు
ప్రథమ	వనము	వనములు
ద్వి	వనమును	వనములను
తృ	వనముచేతన్	వనములచేతన్
సప్తమీ	వనమునందున్	వనములందున్
	వనమందు	వనములయందున్

సీత, రమ, మొదలైనవి ఆకారాంత మహతీవాచకములు.

విభక్తి	ఏక	బహు
ప్ర.	రమ	రమలు
ద్వి.	రమనుఁ	రమలన్
తృ.	రమ చేతన్	రమల చేతన్

ఇట్లు మిగిలినవి.

వీనికి ఏకవచన ప్రథమా విభక్తి ప్రత్యయము లేమియును చేరవు. బహువచనమున 'లు' మాత్రము చేరును.

తృతీయనుండి యేకవచనములో 'ను' వర్ణకమే రాదు, బహువచనమున 'ల' వచ్చును. ఆవు మొదలయిన యమహద్వాచకములును ఇట్లే.

గోడ, జల్ల, మొదలగునవియును అకారాంత అమహద్వాచకములు.

స్త్రీ వాచకములకువలె వీనికిఁగూడ ప్రథమా విభక్తి ప్రత్యయములు చేరక, వాని వలెనే విభక్తిరూపము లుండును. వీనినే స్త్రీ సమములందురు.

2. సర్వనామములు

విభక్తి	ఏక.	బహు
ప్ర.	నేను	మేము, మనము
ద్వి.	నన్నుఁ	మమ్ముఁ, మమ్ములఁ
తృ.	నా చేతఁ	మా చేతఁ

చ.	నాకొఱకున్	మాకొఱకున్
పం.	నావలనన్	మావలనన్
ష.	నాయొక్క	మాయొక్క
స.	నాయందు.	మాయందున్

సర్వనామములకు సంబోధన ప్రథమారూపము లేదు.

నేను శబ్దము తృతీయనుండి ఏకవచనమున నా యనియు, బహువచనమున 'మా' యనియు మారును.

ఇట్లే నీవు అనునది.

విభక్తి	ఏ క.	బ హు
ప్ర.	నీవు	మీరు
ద్వి.	నినుఁ	మిమ్ములను
తృ.	నీచేతఁ	మీచేతఁ

తృతీయనుండి ఏకవచనము, 'నీ' గాను, బహువచనము 'మీ' గాను మారును.

విభక్తి	ఏ క	బ హు
ప్ర.	తాను	తాము
ద్వి.	తన్నుఁ	తమ్ముఁ
తృ.	తనచేతఁ	తమచేతఁ

తాను శబ్దము తృతీయనుండి ఏకవచనములో తనగాను, బహువచనమున 'తమ' గాను మారును.

ఈ శబ్దరూపములఁ బరిశీలింపుము.

అతఁడు, వాఁడు } వారు, వారలు, వాండ్రు

అతనిన్, వానిన్ } వారిసిన్, వారిన్, వారలన్, వాండ్రన్

అతని చేతన్, వాని చేతన్ } వారి చేతన్, వారల చేతన్, వాండ్ర చేతన్

ఇట్లే మిగిలినవి.

ఆమె శబ్దము.

	ఏక.	బహు.
ప్ర	ఆమె	వారు
ద్వి.	ఆమెనున్	వారిన్
తృ.	ఆమెచేతన్	వారిచేతన్

ఇట్లే మిగిలినవి

అది శబ్దము.

ఏక	బహు
అది	అవి
దానిన్	వానిన్
దానిచేత	వానిచేతన్

ఇట్లే మిగిలినవి. ద్వితీయనుండి అది 'దాని' యను రూపమును, అవి, 'వాని' యను రూపమును పొందును.

ఇది యనునది.

ఏక	బహు
ఇది	ఇవి
దీనిన్	వీనిన్

ఇట్లు 'ఇది' అనునది ద్వితీయనుండి 'దీని' అనియు. ఇవి వీనిన్ అనియు మారును.

14 వ, పాఠము

విశేషణము-దాని ప్రయోజనము

గులాబి సుందర పుష్పము.

ఢిల్లి ప్రసిద్ధ పట్టణము.

జవహారీలాలు ధీర పురుషుఃడు.

పై గుర్తింపబడిన పదము లే భాషాభాగములు?

విశేషణములు.

విశేషణములు చేయుపని యేమి?

నామవాచకముయొక్క గుణాదుల వర్ణించును.

ఈ క్రిందివాక్యముల చదువుము.

గులాబి పుష్పములలో సుందరము.

ఢిల్లీ పట్టణములలో ప్రసిద్ధము.

జవహారిలాలు పురుషులలో ధీరుఁడు.

గీతలు గీయఁబడిన పైపదము లేమి చేయుచున్నవి. నామవాచకములనే వర్ణించుచున్నవి కనుక నివికూడ విశేషణములే.

పైఁ జెప్పఁబడిన విశేణములకు వీనికి భేద మేమి?

అవి యొక నామవాచకముతోఁ గలసివచ్చినవి. ఇవి విడిగానుండియే విశేషణధర్మము గలిగి వాక్యముల నర్థము పూర్తి చేయుచున్నవి

వాక్యమునందలి యర్థము క్రియతో నిమిత్తము లేక పూర్తి చేయునవి సమాపక విశేషణములు.

చలిగాలి వీచుచున్నది.

చెడు తలంపులు విడుము.

మేలు కార్యములు గ్రహింపుము.

ఇందలి పదములును విశేషణములే గదా !

ఈ వాక్యములలో నివి యే భాషాభాగములైనవో తెల్పుము.

చలి సహింపరానిది.

తలఁపులలో చెడు కూడదు.

కార్యములలో మేలు గ్రహింపుము.

ఇవి యన్నియును నామవాచకములుగా నుపయోగింపబడినవి.

కొన్ని విశేషణములు నామవాచకములుగాఁ గూడ నుపయోగింపఁబడును.

అభ్యాసము

ఇందలి విశేషణము లెట్టివో చెల్పుము.

1. వాఁడు తెలివిగలవాఁడు.
2. తెలివి అన్నిటను ముఖ్యము.
3. హిమాలయము లున్నత పర్వతములు.
4. ఔన్నత్యము బుద్ధివలనఁ జెప్పుము.
5. ప్రజ్ఞాశాలి అసాధ్యుఁడు.
6. కాళిదాసుఁడు కవిశ్రేష్ఠుఁడు.

7. భక్తులలో త్యాగరాజు ప్రథమ పురుషుఁడు
8. వినీల గగనము చాల సుందరము.
9. శాంతస్వభావము పెన్నిధానము.
10. గుణహీనులను వంద పుత్రులకంటె గుణవంతుఁ డొక్కఁడు చాలును.

15 వ, పాఠము

క్రియలు

సకర్మకములు, అకర్మకములు.

ఈ క్రింది వాక్యములను పరిశీలింపుము.

1. మేము రాము.
2. నీవు పాఠమును జదువుము.

ఇందలి కర్త, కర్మ, క్రియలను తెలుపఁగలవా?

1 వ వాక్యములో 'మేము' కర్త, 'రాము' క్రియ. ఇందులో కర్మలేదు

'నీవు' కర్త, 'పాఠమును' కర్మ, 'చదివితివి' క్రియ.

దీనినిబట్టి యేమి తెలియును? కొన్ని క్రియలు కర్మల నపేక్షింపకయే అర్థము పూర్తి చేయును. కొన్ని కర్మల సహాయముతో నర్థము పూర్తి చేయును. ఎట్లనఁగా–

శ్రీరాముఁడు సంహరించెను_అనఁగనే ఎవరిని సంహరించెను? అని ప్రశ్న కల్గినది? రావణుని అను కర్మ రాక దాని భావము పూర్తి కానేరదు. ఇది సకర్మక క్రియ.

వాఁడు వెళ్ళెను - అను వాక్యమున్నది. ఇది విన్న వెంటనే ఎవరిని అని అడుగము - ఎందువలన? అచ్చట కర్మకు తావులేదు. కనుక నిది అకర్మకక్రియ - క్రియలు సకర్మక క్రియలు. అకర్మక క్రియలు అని రెండు విధములు.

కర్మతోఁగూడి భావము పూర్తి చేయునది సకర్మక క్రియ.

కర్మనువిడిచి యర్థము పూర్తి చేయునది లేక కర్మకుఁ దావులేని క్రియ అకర్మక క్రియ.

అ భ్యా స ము

ఈ క్రింది వాక్యములలో నేవి సకర్మక క్రియలో నేవి అకర్మక క్రియలో తెలుపుము.

సకర్మకములకు + అనియు.
అకర్మకములకు × అనియు గుర్తింపుము.

1. రాణా ప్రతాప సింహుఁడు చిత్తూరును పాలించెను.
2. అక్బరు అతనిని జయింపఁగోరెను.
3. ప్రతాపుఁ డతనికి లొంగ లేదు.

4. వారికిఁ జాలకాలము యుద్ధము జరిగెను.
5. చివరకు అగ్బరు చిత్తూరుపట్టణమును వదలుకొనెను.
6. ప్రతాపసింహుఁడు స్వరాజ్యమును నిలుపుకొనెను.
7. మానసింహుఁడు అగ్బరువద్ద నుండెను.
8. మొదట నితఁడు ప్రతాపుని ద్వేషించెను.
9. కాని చివరకు అతని గుణమును గ్రహించెను.
10. పృథ్వీరాజు ప్రతాపునికి మిత్రుఁడయ్యెను.
11. అమర సింహుఁడు సింహాసనము నధిష్ఠించెను.
12. జహాంగీరు అతనిపై దండెత్తెను.
13. ఇద్దఱికిని సంధి జరిగెను.
14. మీరు చరిత్రను జదివితిరా?
15. చరిత్ర యంతయును వ్రాయఁబడలేదు.

16వ పాఠము

సమాపక - అసమాపక క్రియలు

1. అల్లా యుద్దీను చిత్తూరుపై దండెత్తెను.
2. కాని యుద్ధములో గెలువ లేక

మొదటి వాక్యములోని క్రియయేది? దండెత్తెను. రెండవ పదసమూహములో, క్రియ యున్నదా? ఉన్నది. కాని దాని వలన నర్థము సంపూర్ణము కాలేదు. కాబట్టి ఇట్టిది అసంపూర్ణ క్రియ లేక అసమాపక క్రియ అని చెప్పఁబడును.

సమాపక క్రియ లన నేమి?

వాక్యములోని భావమును బూర్తి చేయు క్రియ సమాపక క్రియ.

అసమాపక క్రియ యెట్టిది?

ఏదో పని జరిగినట్లు లేక చేసినట్లు చెప్పినను, మఱొక క్రియ సహాయము లేక అర్థము పూర్తి చేయు లేని క్రియాపదము.

ఈ క్రింది వానిలోగల క్రియలలో నేవి సమాపకములు ఏవి అసమాపకములు.

నేను చదివికొని

అతడు వెళ్లి

వారు మాటాడక యున్నారు.

ఉపాధ్యాయుడు పాఠశాలకు వచ్చి, వెడలిపోయెను.

మేము ఇండ్లకు పోయెదము.

మీరు వత్తురా?

ఈ పట్టణము మిక్కిలి సుందరముగా నున్నది.

సూర్యుఁడుదయించి ప్రపంచమునఁ జైతన్యము కల్గించును. వెన్నెల చల్లగా నుండును.

శకుంతరావములు వినుట కింపుఁగొల్పును.

17 వ, పాఠము

క్రియ - కాలము

మేము వచ్చుచున్నాము.

మేము వచ్చితిమి.

మేము రాఁజాలము.

పై వాక్యములలో గుర్తింపఁబడిన పదము లే భాషా భాగములు? క్రియాపదములు. ఈ వాక్యము లన్నిటిలోను గర్తృపద మేమి?

'మేము' అనుమాటయే.

క్రియాపదములోని ధాతువులో మార్పున్నదా?

లేదు. 'వచ్చు' అను ధాతువుమాత్రమే యున్నది.

కర్త గాని కేవల మైనను క్రియాపదములో నొకటే ధాతువుపయోగింపఁబడినదా! ఈ వాక్యములన్నిటి యర్థ మొక్కటియే యగునా? కాదు. వచ్చుచున్నప్పుడు చెప్పఁబడిన క్రియాపదము వేఱు. వచ్చినతరువాతఁ జెప్పఁబడిన క్రియాపదము వేఱు. వచ్చుటకు ముందు చెప్పఁబడిన క్రియాపదము వేఱు ఇట్లు క్రియాపదము ఆ పని జరుగు కాలములోని ముందు వెనుకలనుబట్టి మూఁడు రీతులైనది.

దీనినిబట్టి క్రియల నెట్లు విభజింపవచ్చును?

జరుగుచున్న లేక వర్తమానకాలములోని క్రియ, జరిగిన లేక భూతకాలములోని క్రియ, జరుగబోవు లేక భవిష్యత్కాలములోని క్రియ.

ఇప్పుడు కాలము లెన్నివిధములైనవి.

వర్తమానకాలము, భూతకాలము, భవిష్యత్కాలము అని మూడు విధములు.

వర్తమానకాల క్రియ జరుగుచున్న కాలమును తెలుపును.
భూతకాల క్రియ జరిగిపోయిన కాలమును తెలుపును.
భవిష్యత్కాల క్రియ జరుగబోవు కాలమును తెలుపును.

ఈ క్రింది వాక్యములలోని క్రియలు ఏకాలమునకు చెందును.

1. మేము బెజవాడకు పోవుచున్నాము.
2. మనకు స్వరాజ్యము వచ్చినది.
3. అర్జునుడు సంశప్తకులను వధించెను.
4. నీరు ప్రవహించును.
5. సూర్యుడు తూర్పున నుదయించును.
6. వెన్నెల వచ్చినది.
7. సింహము గర్జించెను.
8. నేను నీకు ధనము నిచ్చెదను.
9. అట్లయిన నేను నీవు చెప్పినట్లు వినెదను.
10. నీకు ధనమే ప్రధాన మగునా ?

అభ్యాసము

ఈ క్రింది మాటల కూర్పులకు ఎదురుగా కుండలిలో నీయఁబడిన ధాతువులు కాలము ననుసరించి క్రియా రూపములుగా మార్చుము.

1. హరిశ్చంద్రుఁడు సత్యముకొఱకు రాజ్యమును (విడుచు)
2. ఈ కాలములో బుద్ధిమంతులు (ఉండు)
3. బుద్ధికంటె గౌరవము దేనివలన (కలుగు)
4. అతఁడు మన యింటికిసరికి (వచ్చు)
5. ఆమె యీకాలమునాఁటి యువతులందఱి కంటె నెక్కువగా విద్యాభ్యాసము (చేయు)
6. పుణ్యాత్ములను దైవమే (రక్షించు)
7. అతనికి నే నిప్పుడే వర్తమానము (పంపు)
8. నాకై నే నీసౌందర్యవతి చిత్రమును (చిత్రించు)
9. సిరి రా మోకా లడ్డుపెట్టు వివేక హీనుఁ డెందైన (ఉండు)
10. ఇచ్చట నున్న మోడ కేవును మామిత్రులు మీకు (చూపు)
11 రాజా రవివర్మ అనేక చిత్రములను (విరచించు)
12. పూర్వకాలమున కళలకు రాజాదరణము (ఉండు)

18 వ పాఠము

సమాపక క్రియలు - వాని రూపనిష్పత్తులు

వచ్చు, చదువు, మాటాడు, వెళ్ళు, నడచు.

ఇట్టిపదముల నేమందురు. ధాతువులని యందురు. ధాతువునకు క్రియకు భేదమేమి? ధాతువు కర్త ననుసరించి కాలమునుబట్టి మార్పుపొంది క్రియాపదమై క్రియ యనఁబడును.

ఈ దిగువ నీయఁబడిన వాక్యములు పరిశీలింపుము.

ఏ క వ చ న ము

	వర్తమానకాలము	భూతకాలము	భవిష్యత్కాలము
ఉ.	నేను చదువుచున్నాను –	నేను చదివితిని –	నేను చదువఁగలను.
మ.	నీవు చదువుచున్నావు –	నీవు చదివితివి –	నీవు చదువఁగలవు.
ప్ర.	వాడు చదువుచున్నాడు –	వాడు చదివెను –	వాడు చదువఁగలడు

బ హు వ చ న ము

	వర్తమానకాలము	భూతకాలము	భవిష్యత్కాలము
ఉ.	మేము చదువుచున్నాము	మేము చదివితిమి	మేము చదువగలము
మ.	మీరు చదువుచున్నారు.	మీరు చదివితిరి.	మీరు చదువఁగలరు.
ప్ర.	వారు చదువుచున్నారు –	వారు చదివిరి –	వారు చదువఁగలరు.

మహతీవాచకము

ఆమెచదువుచున్నది - ఆమెచదివెను - ఆమెచదువగలదు.

బహువచనము ప్రథమపురుష మహద్వాచకము వలెనే యుండును.

ఏకవచనము మహతీవాచకము వలెనే యుండును.

బ హు వ చ న ము

అది వచ్చుచున్నది. అవి వచ్చెను - అవి రాగలవు.

"వచ్చితిని"

ఈ క్రియాపదమునకు కర్త యేమి? దీనికాలమేమి?

దీనికి కర్త "నేను" అను ఉత్తమపురుష సర్వనామము.

ఇందు క్రియ భూతకాలములో నున్నది.

అసలు ధాతువేమి? వచ్చు.

భూతకాల క్రియకు ఉత్తమపురుష కర్త యైనపుడు ధాతువునకు దుదిని. 'ఇతిని' అని చేరును. కనుక వచ్చు + ఇతని = వచ్చితిని అని యైనది.

మేము వచ్చితిమి. ఇచ్చట వచ్చు ధాతువునకు జేరినది 'ఇతిమి'

ఉత్తమపురుష బహువచనము కర్తయైనపుడు 'ఇతిమి' చేరును.

వచ్చు + ఇతిమి = వచ్చితిమి. అని యగును.

'నీవు' కర్తయైన నీ క్రియ యిట్లుండును.

వచ్చు + ఇతివి = వచ్చితివి.

మధ్యమపురుషములోని ఏకవచనము కర్తయైనచో ఇతివి చేరును.

వచ్చు + ఇతివి = వచ్చితివి.

మధ్యమపురుష బహువచనము కర్తయగుచో 'ఇతిరి' చేరును.

వచ్చు + ఇతిరి = వచ్చితిరి.

వాఁడు కర్తయైనపుడు భూతకాలములో వచ్చు ధాతు వెట్లుండును?

వచ్చు + ఎను = వచ్చెను.

ప్రథమపురుషము: ఏకవచనము కర్త యైనచోఁ క్రియకుఁ జివర 'ఎను' చేరును.

ప్రథమపురుష బహువచనము కర్తయైనపుడు క్రియ యెట్లుండును. ధాతువునకుఁ జివర 'ఇరి' చేరును.

వారు వచ్చిరి వచ్చు + ఇరి = వచ్చిరి.

ప్రథమ పురుష బహువచనము కర్తయగునేని ధాతువు నకు 'ఇరి' చేరును.

ఈ క్రింద నీయబడిన క్రియలకు భూతకాలమందు ఉత్తమ, మధ్యమ, ప్రథమ పురుషములలోని కర్తలను బట్టి క్రియ లెట్లుమారునో ఏకవచన బహువచనములు రెండింటను చూపుము.

ఉండు, వెళ్లు, అడుగు, వండు, ఇచ్చు, తెచ్చు, పరుగెత్తు, నడచు, చూచు, వేయు, కోరు, తెలియు.

వర్తమానకాలము

ఏకవచనము

నేను వచ్చుచున్నాను

నీవు వచ్చుచున్నావు.

అతడు వచ్చుచున్నాడు.

బహువచనము

మేము వచ్చుచున్నాము.

మీరు వచ్చుచున్నారు.

వారు వచ్చుచున్నారు.

ఉత్తమ పురుషైక వచనము కర్తయైనపుడు, వర్తమాన కాలములో ధాతువునకు 'చున్నాను' అని చేరును. బహువచనమున 'చున్నాము' అని చేరును.

నీవు వచ్చుచున్నావు.

మీరు వచ్చుచున్నారు.

మధ్యమపురుషైకవచనము కర్తయైనచో
'చున్నావు' అనియు బహువచనము కర్తయైనచో
'చున్నారు' అనియుఁ జేరును.

వాఁడు వచ్చుచున్నాఁడు – వారు వచ్చుచున్నారు.

మహద్వాచక ప్రథమపురుషైకవచనము కర్తయైనయెడల 'చున్నాఁడు', బహువచనమున 'చున్నారు', అనియుఁ జేరును

మహతీవాచక, అమహద్వాచక ఏకవచనము కర్తయైన 'చున్నది' అని చేరును.

ఉదా : ఆమె వచ్చుచున్నది.

అది వచ్చుచున్నది.

మహద్వాచక బహువచనమువలెనే మహతీవాచక బహువచనములోని క్రియ యుండును.

అమహద్వాచక బహువచనమున 'చున్నవి' అని చేరును.

అభ్యాసము

వర్తమాన కాలమున_

ఈ దిగువనీయఁబడిన క్రియలను మహదమహద్వాచకముల లోని పదములు కర్తలైనపుడు ఏకవచన బహువచనములందుఁ గ్రియారూప మెట్లుండును ?

అడుగు, వెళ్ళు, చూచు, పలుకు, నడచు, చదువు, మాటాడు, వ్రాయు, చేయు.

భవిష్యత్కాలము

	ఏక	బహు
ఉత్తమ.	నేను చదువఁగలను.	మేము చదువఁగలము.
మధ్యమ.	నీవు చదువఁగలవు.	మీరు చదువఁగలరు.
ప్రథమ.	వాఁడు చదువఁగలఁడు.	వారు చదువఁగలరు.

ఉత్తమ పురుషైకవచనము కర్త యైనపుడు భవిష్యత్కాలమున క్రియకుఁ చివర 'కలను' అని చేరును.

అందువలన చదువు + కలను అనివచ్చినది.

అయితే చదువఁగలను అనురూప మెట్లువచ్చినది?

భవిష్యత్కాలార్థక క్రియకు 'కలను' చేరునపుడు ధాతువు ఉకారము తొలఁగి 'అన్' అనునది చేరినది.

అప్పుడు చదువు + అన్ + కలను = చదువఁగలను అగును

ఉత్తమపురుష బహువచనము	కలము
మధ్యమ పురుషైకవచనము	కలవు
బహువచనము	కలరు
మహద్వాచక ప్రథమ పురుషైకవచనము	కలఁడు
మహతీవాచక అమహద్వాచకము	కలదు
మహన్మహతీవాచక } ప్రథమపురుష బహువచనము	కలరు
అమహద్వాచకము	కలవు

ఈ కలను, కలము, కలవు, కలరు, కలఁడు

అను భవిష్యత్కాలార్థకములు చేసినప్పుడు క్రియకు 'అన్' అని చేరును.

అప్పుడు

	ఏక	బహు
ఉత్తమ	చదువఁగలను	చదువఁగలము
మధ్యమ	చదుఁగలవు	చదువఁగలరు
ప్రథమ	చదువఁగలఁడు }	చదువఁగలరు
"మహతీ"	చదువఁగలదు }	

ఈ క్రింది వాక్యములలోని క్రియలయొక్క వాచక, వచన, కాలపురుషములను దెలుపుము.

ప్రభాతము డాసినది.

పక్షులు కూయుచున్నవి.

నేను మేలుకొంటిని.

రవి యింకను ఉదయింపడయ్యెను.

మాతండ్రి కాలకృత్యయులను తీర్చుచుండెను.

నాకుఁ బాఠములు సరిగా రాలేదు.

ఈపూట నేను బడికి రాలేను.

నీవు ఉపాధ్యాయునితోఁ జెప్పుము.

లేకున్న అయున నన్ను దండిపఁగలఁడు.

19వ, పాఠము

అసమాపక క్రియలు-వాని స్వరూపములు

నేను పద్యమును చదివి తాత్పర్యము చెప్పెదను.

పద్యము చదువక భావము చెప్పలేవా?

నీవు పద్యము చదువుచు భావము చెప్పుము.

పై వాక్యములలో గురుతింపబడిన పదముల నేమం
దురు?

అసమాపక క్రియలందుము, అసమాపక క్రియ యనఁగా
క్రియవలెనే యొక పని జరుగుటనో, స్థితినో తెలుపును గాని
యర్థము పూర్తి చేయఁజాలదు.

అసమాపక క్రియకు సమాపక క్రియకు సంబంధమేమి?

అసమాపక క్రియయు సమాపక క్రియయు రెండును ధాతువునుండియే పుట్టును. కాని వానికిఁ
జేరు ప్రత్యయములలో భేదముండును.

పైఁ జెప్పఁబడిన అసమాపక క్రియలు ఏయే ధాతువుల
నుండి పుట్టినవి. చదివి, చదువక, చదువుచు. ఈ మూఁడును
'చదువు' అను ధాతువునుండియే పుట్టినవి. వీనికిఁ జేరిన ప్రత్య
యము లేవి?

'చదివి' అన్నచోట "చదువు" అను ధాతువునకు "ఇ"
అను క్త్వార్థకమును, 'చదువక' అనుదానిలో 'అక' (చదువు + అక)

అను వ్యతిరేక స్వార్థకమును, 'చదువుచు' అను పదములో "చు" అను శత్రర్థకమును చేరి చదివి, చదువక, చదువుచు అను నసమాపకక్రియ లేర్పడినవి. ఇవి చేయుపని యేమి? వాక్యమునకు కొంతయర్థము నిచ్చును.

అనగా క్రియ యిచ్చినంత యర్థము నిచ్చును గాని వాక్యము పూర్తి చేయదు.

వాక్యము పూర్తియగుటకు సమాపకక్రియ కావలెను.

అది యసమాపకక్రియ కాక సమాపకక్రియ యైనచో నా వాక్యము దానితో నంతమగును.

రెండవక్రియ వచ్చెనన్గా రెండవ వాక్య మేర్పడును. కాబట్టి యసమాపకక్రియయొక్క యుపయోగ మేమి?

రెండు వాక్యములను గలుపుట కుపయోగించును.

ఇప్పుడు "చదివి" అను నసమాపక క్రియయే లేనిచో నా వాక్యము లెట్లుండును?

నేను పద్యమును జదివెదను. తాత్పర్యముం జెప్పెదను అని యగును.

ఇప్పుడు "చదివి" యనునది దేనిస్థానమున వచ్చెనో తెలియునా?

"చదివెదను" అను క్రియ స్థానములో వచ్చి దాని యర్థము తానే చెప్పినది. అట్లు చెప్పినప్పుడది సమాపకక్రియ కాదా? కాదు. "చదివి" అనుటవలన చదివెదను, చదివిన

తరువాత లేక జరుగుటను బోధించేసి అని యింకొక భావము చెప్పుటకు అవకాశ మిచ్చినది. ఇట్లే వెళ్ళి, వచ్చి, ఉండి, పోయి, తిని, త్రాగి, వ్రాసి, చేసి మొదలగునవి. ఇవియొక పనిని జెప్పి యింకొక భావమును చెప్పజేయును. ఇట్టివి క్త్వార్థక క్రియ లనబడును. ఇవి సంస్కృతములోనున్న కృత్వా, గత్వా, ధ్యాత్వా, మత్వా, పీత్వా అను క్రియలవంటివి. కావుననే క్త్వార్థకము లనబడును.

ఇది యేర్పడుటకు ధాతువునకు చేరిన ప్రత్యయము లేవి?

చదువు + ఇ = చదివి యైనది గనుక. ధాతువునకుఁ జివర 'ఇ'కారము చేరి క్త్వార్థక క్రియ యేర్పడును. చదువక అనునది యిచ్చు నర్థమేమి?

చదువకుము వినను అని యింకేమో చెప్పబోయెను.

"చదువకుము" వ్యతిరేకార్థము నిచ్చుచున్నది గనుక నిది వ్యతిరేక క్త్వార్థకమయ్యెను.

వ్యతిరేకక్త్వార్థకము అనఁగా నేమి?

ఒక పనిని చేయవద్దని చెప్పునది వ్యతిరేకక్త్వార్థకము

అది యెట్లేర్పడును?

'చదువు' అను ధాతువునకు 'అక' ప్రత్యయము చేరి చదువక యైనది.

ధాతువునకు 'అక' ప్రత్యయము చేరిన వ్యతిరేకక్త్వార్థక రూప మేర్పడును.

ఆడు + అక = ఆడక

వేడు + అక = వేడక

పోక అనునది యే ధాతువునుండి పుట్టినది ?

'పోవు' నుండి పుట్టినది - ఇట్లే

వచ్చు	నుండి	రాక
అఱచు		అఱనక
చూచు		చూడక
నడచు		నడవక
తీర్చు		తీర్పక

మొదలగు రూపములను బరిశీలింపుము.

'చదువుచు' అను నదేమి?

అసమాపక క్రియయే ఇది యెట్లేర్పడును ?

ధాతువగు 'చదువు'నకు 'చు' వర్ణకము చేరి 'చదువుచు' అయినది. ఉదాహరణ వాక్యమైన నేను పద్యమును చదువుచు భావము చెప్పెదను - అనుటలో నిది లేకపోయిన: గలుగు వాక్యము లేవి. నేను పద్యమును చదువుచుందును. మరియు భావము: జెప్పుచుందును. కాబట్టి యిది యే యర్థము నిచ్చు

చున్నది. చదువుచునే అనఁగా చదువుటయను పనిచేయుచునే భావమును జెప్పుట యను పనిగూడ నొకేకాలమునఁ జేయు నట్లు అర్థమిచ్చెను - ఇట్టి వానిని శత్రర్థకము లందురు.

శత్రర్థకము చేయు పనియేమి?

శత్రర్థకము ఒకే కర్త రెండు పనులొకే కాలమునఁ జేయుటను తెలుపును.

ధాతువునకు చివర 'చు' వర్ణకము చేరిన శత్రర్థకమగును. ఉదా: నడచు + చున్ - నడచుచున్, తిరుగు + చున్ - తిరుగుచున్, చూచు + చున్ - చూచుచున్ - మొదలయినవి.

ఈ దిగువ నీయఁబడిన పట్టికనుండి యసమాపక క్రియ లేయే ధాతువులనుండి యేర్పడినవో గ్రహింపుము.

ధాతువు	క్త్వార్థకము	వ్యతిరేక క్త్వార్థకము	శత్రర్థకము
శిక్షించు	శిక్షించి	శిక్షింపక	శిక్షించుచున్
రక్షించు	రక్షించి	రక్షింపక	రక్షించుచున్
వీక్షించు	వీక్షించి	వీక్షింపక	వీక్షించుచున్
దూషించు	దూషించి	దూషింపక	దూషించుచున్
కాంచు	కాంచి	కాంచక	కాంచుచున్
ఎంచు	ఎంచి	ఎంచక	ఎంచుచున్
విను	విని	వినక	వినుచున్
తిను	తిని	తినక	తినుచున్

ధాతువు	క్త్వార్థకము	వ్యతిరేక క్త్వార్థకము	శత్రర్థకము
కను	కని	కనక	కనుచుఁ
అను	అని	అనక	అనుచుఁ
వ్రాయు	వ్రాసి	వ్రాయక	వ్రాయుచుఁ
కోయు	కోసి	కోయక	కోయుచుఁ
రోయు	రోసి	రోయక	రోయుచుఁ
మేయు	మేసి	మేయక	మేయుచుఁ
చూచు	చూచి	చూడక	చూచుచుఁ
పలుకు	పలికి	పలుకక	పలుకుచుఁ
నుడువు	నుడివి	నుడువక	నుడువుచుఁ
అడుగు	అడిగి	అడుగక	అడుగుచుఁ
చదువు	చదివి	చదువక	చదువుచుఁ

ఇట్టి రూపభేదముల గమనించుచుండ వలెను.

ఈ క్రింది వాక్యములను తగు, అసమాపక క్రియల నుప యోగించి యేక వాక్యముగాఁ జేయుము.

1. నేను బడికి వెళ్ళెదను. అచ్చటఁ బాఠములు చదివెదను.
2. గులాబి పూవులు ఎంతో సువాసన నిచ్చుచున్నవి. అవి వికసించినవి.

3. ఆవు గడ్డి మేయును. అది మనకు తియ్యని పాలిచ్చును.

4. కవి యొంటిగా తపస్సు చేయును.
అప్పుడు కావ్యమును రచించును.
5. శ్రీకృష్ణదేవరాయలు అల్లసాని పెద్దనను సత్కరించెను.
అతఁడు ఆయనవల్ల మనుచరిత్ర కృతి నందెను.
6. కోయిల చిగురుకొమ్మ కెక్కినది.
తియ్యఁగా కూయుచున్నది.
7. తుమ్మెద పుష్పమకరందము తెగఁ ద్రాగినది.
ఆ మత్తుచేత నేమో మూలుగుచున్నది.
8. నీకుఁ బిచ్చి కుదురదు. పెండ్లి యెట్లగును?

20 వ పాఠము

కర్తృ-క్రియల సామరస్యము

ఏకవచనము.	బహువచనము.
రాజశేఖరుఁడు మాటాడెను.	రాజశేఖరులు మాటాడిరి.
వాఁడు వ్రాసెను.	వారు వ్రాసిరి.
బాలుఁడు చదివెను.	బాలురు చదివిరి.

పై వాక్యములలోని క్రియలను బరిశీలింపుము. రాజశేఖరుఁడు, వాఁడు, బాలుడు కర్తలుగాఁగల క్రియలు ఏ వచనములో నున్నవి?

ఏక వచనములో నున్నవి ?

కర్తలు బహువచనములో నున్నపుడు క్రియలు ఏవచన ములో నున్నవి ?

అవికూడ బహువచనములోనికి మారినవి.

ఇందువలనఁ గ్రియలను గుఱించి మన కేమి తెలియు చున్నది ?

కర్త యేకవచనములో నున్నచోఁ గ్రియకూడ నేక వచనములో నుండుననియును, గర్త బహువచనములో నుండిన యెడలఁ గ్రియకూడ బహువచనములో నుండుననియును దెలియుచున్నది.

క్రియ యెప్పుడును కర్తయొక్క వచనము ననుసరించి యుండును.

కృష్ణుఁడు వ్రాయుచున్నాఁడు.
సీత వచ్చుచున్నది.
ఆవులు మేయుచున్నవి.

పై వాక్యములందలి కర్తలొకే వాచకములో నున్నవా ?

లేవు. 'కృష్ణుఁడు' అనునది మహద్వాచకము, సీత మహతీ వాచకము, ఆవులు అమహద్వాచకము క్రియలు వీని ననుసరించియే యున్నవిగదా ! అది యెట్లు- 'కృష్ణుఁడు వ్రాయు

చున్నాడు' అనుటలో క్రియ కూడ మహద్వాచకమైనది. తక్కిన రెండు వాక్యములలోని క్రియలను క్రమముగా, మహతీ వాచక అమహద్వాచకములలో నున్నవి.

కర్త యే వాచకములో నున్నదో క్రియకూడ నదే వాచకములో నుండును.

ఇందువలన క్రియ కర్తయొక్క వాచక, వచనముల ననుసరించి యుండునని తెలియనగును.

ఈ క్రింది వాక్యములు చూడుము

1. నేను వ్రాసితిని.
2. అతడు వ్రాసినాడు.
3. నీవు వ్రాయుచున్నావు.

ఇందలి కర్తలన్నియు నే భాషా భాగములు!

సర్వనామములు

ఇవి యన్నియు నొక్క పురుషమున నున్నవా?

లేవు 'నేను' అనునది ఉత్తమ పురుషము. 'అతడు,' ప్రథమ పురుషము. 'నీవు' మధ్యమ పురుషము.

ఉత్తమ పురుష సర్వనామమైన 'నేను' కర్తయై నప్పుడు 'వ్రాసితిని' అను క్రియకూడ నా పురుషముననే యున్నది. ఇట్లే మిగిలిన రెండు వాక్యములలోఁగూడ జూడుము

అవియును కర్తలున్న పురుషములందే యున్నవి.

నీవు వ్రాయుచున్నావు.

'నీవు' మధ్యమపురుషముగనుక వ్రాయుచున్నావు అను క్రియకూడ మధ్యమ పురుషమున నున్నది.

అతఁడు ప్రథమపురుషము. వ్రాసినాఁడు అనుక్రియయు ప్రథమ పురుషము. ఇందువలన తెలిసికోనలసిన దేమి?

కర్తయొక్క పురుషము ననుసరించియే క్రియ యుండును.

క్రియ యెప్పుడును గర్తయొక్క వచన, వాచక, పురుష, ముల ననుసరించియుండును అనగా నేమి?

కర్త యే వచన, వాచక, పురుషములలోనుండునో క్రియకూడ నా వచన, వాచక, పురుషములలోనే యుండును.

ఈ దిగువనీయబడిన యుదాహరణములు పరిశీలింపుము.

1. రణదుందుభులు మ్రోగినవి.
2. సైనికులు యుద్ధోన్ముఖులైరి.
3. రాజు పట్టపుటేనుగ నెక్కి ముందు నడచెను.
4. నీ వానాఁడు రాకపోయితివి.
5. నేను గ్రామమున లేను.

అ భ్యా స ము

ఈ క్రింది వాక్యములలోఁ గర్తలు క్రియల ననుసరించు చున్నవా ? లేనిచో క్రియలను సవరింపుము.

1. కౌరవ పాండవులకు యుద్ధము జరిగినవి.
2. భీష్ముఁడు కౌరవులకు సేనాధిపతిగా నున్నారు.
3. కౌరవులలో నొక్కఁడుగూడ భయపడలేరు.
4. ధర్మరాజు కృష్ణుని వద్దకు పోవును.
5. కృష్ణుఁడు అతనితో నిట్లు పలికినావు.
6. నీవు భయపడుచున్నాఁడు
7. నేను వ్రాసితిమి.
8. మీరు వచ్చుచుంటివి.
9. కమల వచ్చినాడు.
10. సూర్యుఁడుదయించుచున్నది.
11. మేఘుఁడు గర్జించుచున్నది.
12. మేఘము గర్జించినాడు.
13. సైన్యము లాచోట విడిసెను.
14. వాఁడు మాటాడుదును.
15. ఘోరీమహమ్మదు పృథ్వీరాజుపై దండెత్తుదురు.

21 వ, పాఠము

క్రియావిశేషణము దాని ప్రయోజనము

గుఱ్ఱము వడిగాఁ బరుగెత్తును.

చిలుక మిక్కిలి మధురముగాఁ బలుకును.

కోయిలపాట యెంతో సంతోషదాయకము.

ఈ గుర్తింపఁబడిన పదము లేమి చేయుచున్నవి?

పరుగెత్తు, పలుకు, సంతోషదాయకముగానుండు అను క్రియల విశేషణమునుగూర్చి తెల్పుచున్నవి.

అందువలన వీని నేమని పిలువవచ్చును. క్రియావిశేషణములు అని చెప్పవచ్చును.

అవి క్రియావిశేషణము లనబడుటకు గారణమేమి? మొదటి 'వడిగా' అను పదము గుఱ్ఱము ఎట్లు పరుగెత్తెనో తెలుపుచున్నది. పరుగెత్తును అనునది యే భాషాభాగము? క్రియను వర్ణించు లేక క్రియయొక్క యర్థమును వివరించు పదముగాన నిది క్రియావిశేషణము. రెండవ వాక్యములోని 'మధురముగా' అను పదముగూడ నట్టిదే.

ఇచ్చటనున్న 'మిక్కిలి' యను పదము చేయుపనియేమి?

'మధురముగా' అను క్రియావిశేషణమునే అధికముగను వివరించి చెప్పుచున్నది. దీనిఁబట్టి మనకుఁ తెలిసినదేమి?

క్రియావిశేషణము, "క్రియనేగాక మఱొక క్రియా విశేషణముకూడ వివరించును" అని తెలియుచున్నది. మూడవ వాక్యములోనున్న క్రియావిశేషణ మేది?

'ఎంతో' అనునది:

ఇదియేమి చేయుచున్నది?

ఆనందదాయకము అను విశేషణమునే వర్ణించుచున్నది. దీనివలన మనము క్రియావిశేషణమును గురించి తెలిసికొన వలసిన దేమి?

క్రియావిశేషణము క్రియనుగాని విశేషణమును గాని యింకొక క్రియావిశేషణమును గాని వర్ణించును లేక వాని యర్థమును వివరించును అని. ఇప్పుడు క్రియావిశేషణమనఁగా నేమని చెప్పవలెను?

క్రియావిశేషణ మనఁగా నొక క్రియయొక్కయును లేక యొక విశేషణము యొక్కయును, లేక యితర క్రియా విశేషణముయొక్కయును నర్థమును విశేషముగాఁ దెలుపు నట్టి పదము.

అభ్యాసము

ఈ క్రింది వాక్యములలోని క్రియావిశేషణములు గుఱుతించి యవి యాయావాక్యములకుఁ గలిగించు విశేషార్థము లెట్టివో తెలుపుము.

1. వాఁడు శ్రద్ధగాఁ జదువుచున్నాఁడు.

2. [illegible] బాగుగా మాట్లాడగలను.

3. ఈ చిత్రము [illegible] గా నున్నది.

4. [illegible] ము.

5. [illegible]

6. ఈ [illegible] గా చేయలేదేమి?

7. ఈ [illegible] సును.

8. [illegible] నిల్చియున్నను.

9. [illegible]

10. [illegible] గా [illegible] యెదను.

11. [illegible] గా [illegible]!

12. [illegible] వచ్చెదరు?

13. [illegible]

14. [illegible] నున్నది?

15. [illegible] చేసెను.

16. ఈ [illegible] గా [illegible] వాడే.

17. [illegible] గా నడతురు.

18. ఈ [illegible] వరకు బండినవే.

19. [illegible]

20. [illegible] గా [illegible] ము.

21. ఈ [illegible] సులభముగా నున్నది.

22. ఈ [illegible] వరకు సరిగా నున్నది.

22వ, పాఠము

విరామ చిహ్నములు

బిందువు

కృష్ణుఁడు మడుఁగులోఁ జొరఁబడెను అందులోఁ బెద్ద సర్పముండెను అది వెంటనే బుసలుకొట్టి పడగవిప్పెను కృష్ణుని యొడలెల్లఁ జుట్టుకొనియెను అందినచోటనెల్లఁ గఱచెను చిఱునవ్వుతో గోపాలుఁడు నిలుచుండెను ఉన్నట్లుండి దాని బంధము సడలించుకొనెను పడగను విఱుగునట్లు పాముతలపై నెక్కి నాట్యము చేసెను.

ఇవి యెన్ని వాక్యములో వెంటనే చెప్పఁగలవా?

వీలు లేదు.

కారణమేమి?

అవి యన్నియును దేనికది విభజింపఁబడలేదు. విభజింపవలెనన్న నేమి చేయవలెను?

ప్రతివాక్యమునకు నంత మందొక గుఱుతు పెట్టుకొనవలెను.

ఆ గుఱుతునకే వాక్యాంత బిందువని పేరు.

వాక్యాంత బిందువువలనఁ బ్రయోజనమేమి?

వాక్యము పూర్తియైనంతనే యచ్చట వాక్యాంత బిందువు లేకపోయినచో నా వాక్యమునందలి భావము పూర్తియయ్యెనో యింకను నున్నదో తెలియదు. దాని తరువాత వచ్చు వాక్యముగూడ దానిలోఁ గలసిపోవుటచే నర్థము గోచరింపదు. కావునఁ బ్రతివాక్యము చివరను వాక్యాంత బిందువు ఉండవలయును.

వాక్యాంత బిందువు ఇట్లుండును.

వాక్యాంత బిందువు వాక్యవిభజన చేసి భావపరిపూర్తిని సూచించును.

వా క్యాం త బిం దు వు

1. మా తండ్రి కలకత్తానుండి ఎన్నో బొమ్మలు, పుస్తకములు తెచ్చెను.
2. నేను వానిని చూచి, చదివి, ఆనందించితిని.
3. బొమ్మలు మిక్కిలి యందముగను, సంతోషముగను నున్నవి.

పైఁగల వాక్యములు వాక్యాంత బిందువులచే విభజింపఁబడినవి కదా! వాక్యమధ్యమునఁ గూడఁ గొన్ని చిహ్నములున్నవి.

ఇవి యెందులకు? వరుసగా వచ్చు నొకేరకపు భాషా భాగములను వివరముగా దెలియుటకై వానిని వేరుచేయు

చున్నవి. బొమ్మలు, పుస్తకములు నని వరుసగా నామవాచకములు వచ్చినచోటను, చూచి, చదివియను నసమాపక క్రియలు కలసివచ్చినచోటను, అందముగను, సంతోషముగను, నను క్రియావిశేషణములు వరుసగా వచ్చుచోటను వానిని విభజించి యర్థజ్ఞానమునకుఁ దోడ్పడుచున్నవి.

ఒకేవిధమైన భాషాభాగములు వరుసగా వచ్చుచోట వాక్యాంశబిందువు వానిని విభజించి యర్థజ్ఞానమునకుఁ దోడ్పడును.

ఈ క్రింది వాక్యముఁ జదువుము.

శ్రద్ధతోఁ బాఠములను జదివి యర్థము గ్రహింపుము. ఇచ్చటనున్న 'చదివి' యను నసమాపక క్రియ యేమిచేయుచున్నది? అది రెండు వాక్యముల నొకటిగాఁ జేయుచున్నది. ఇట్లు రెండు వాక్యములు గలసి యేకవాక్యముగానైన స్థలములందుఁగూడ వాక్యాంశ బిందువు నుపయోగింపవలెను.

“సుభాసచంద్రబోసు మహాధీరుఁడు; దేశస్వాతంత్ర్యము కొరకు రక్తము ధారవోసెను.” ఇచ్చట నెన్నివాక్యములున్నవి? రెండు వాక్యములున్నవి. మొదటి వాక్యాంతమున వాక్యాంత బిందువుపయోగింపఁబడెనా? లేదు.

రెండు వాక్యములకు గర్త యొక్కఁడే కావునను రెండవ వాక్యము మొదటివాక్యముపై నాధారపడి యున్నందునను మొదటి వాక్యమునకుఁ జివర వాక్యార్థబిందువు (;) ఉంచఁ

బడినది. చిన్నిచిన్ని వాక్యములు కలసిన మహావాక్యములోని ప్రతి చిన్నవాక్యము తుదిని ఒక యర్ధబిందువు నుంచవలెను. మనము చదువుటలో వాక్యాంశబిందువున కంటె నధిక కాలము వాక్యార్ధబిందువు వద్దను వాక్యార్ధబిందువుకంటె నధిక కాలము వాక్యాంత బిందువువద్దను నాఁగవలయును.

అభ్యాసము

ఈక్రింది వాక్యములను విభజించి యవసరమగు చోటుల వాక్యాంశబిందువు వాక్యార్ధ వాక్యాంతబిందువుల నుపయోగింపుము.

వేనరాజు కడు దుర్మార్గుడు సాధువులను మునులను భక్తులను బాధించెను దేవళములు పడగొట్టి బ్రాహ్మణులను హింసించియెన్నో చేసెను పుడమి పాపభారము సహింపలేక పోయెను విష్ణువుతో మొఱపెట్టెను భగవంతుడు పృథివి ననునయించెను. తాను పృథువను నామమున నుద్భవింతునని యును దుర్మార్గుఁడు వేనుఁడు నశించుకాల మాసన్నమయ్యె ననియును నుడవెను.

23 వ, పాఠము

విరామ చిహ్నములు

నీ వెప్పుడు వచ్చితివి ?

వాఁ డెచ్చటికి వెళ్ళెను ?

నాతో నీ కీ వాద మెందులకు ?

పై వాక్యములు నీవు నేర్చుకొన్న నాలుగువిధముల వాక్యములలో నే వాక్యములగునో చెప్పుము.

అన్నియును ప్రశ్నార్థక వాక్యములే. వాక్యాంతము లందు వాక్యాంతబిందు వున్నదా? లేదు. ఇవి ప్రశ్నార్థక వాక్యములు గనుకఁ ప్రశ్నార్థకసంజ్ఞ '?' ఉపయోగింపఁబడెను.

ప్రశ్నార్థకములగు వాక్యముల చివరఁ ప్రశ్నార్థక సంజ్ఞ నుంచవలెను.

ఈ వాక్యములు చదువుము.

అహో ! దైవ మెంత దయచూపెను.

బళే ! రేపు బడికి సెలవఁట !

ఓహో ! నీవు గజదొంగవలె లున్నావే!

ఈ వాక్యముల చివరఁగూడ వాక్యాంత బిందువులేదు. ఎందువలన?

ఇవి యాశ్చర్యార్థక వాక్యములు గనుక నాశ్చర్యార్థక సంజ్ఞ '!' వాడఁబడెను.

కృష్ణా! ఈ రాత్రి సినిమాకుఁ బోవుదమా?

ప్రభూ! సేవకుఁడొక యపరాధము గావించినాఁడు.

టక్కరీ! నీ నక్క వినయములు నాదగ్గఱఁ జెల్లవు.

చంద్రుడు చల్లనివాఁడు గదా!

కృష్ణా! ప్రభూ! టక్కరీ! ఇవి యే విభక్తులు? సంబోధన ప్రథమా విభక్తిలోనివి. వీని చివరల నుపయోగింపఁబడిన సంజ్ఞ యేమి? ఇది యాశ్చర్యార్థకము వలెనే యున్నది. చంద్రుఁడు చల్లనివాఁడు గదా! యను వాక్యము చివరఁగల సంజ్ఞ గమనించితివా? ఇదికూడ నాశ్చర్యార్థకమే. ఈ వాక్యములో నున్న భావమేమి? అనురాగము. రాగచిహ్నములోను గూడ నాశ్చర్యార్థకమే యుండును.

ఆశ్చర్యార్థక వాక్యములతుదిని, సంబోధనా విభక్తుల యందును, రాగచిహ్నముల యందును నాశ్చర్యార్థక సంజ్ఞయే యుపయోగింపబడును దీనినే రాగచిహ్నమనియు నందురు.

అభ్యాసము

1

ఈ క్రింది వాక్యములలోఁ దగు విరామ చిహ్నముల నుపయోగింపుము

నీ వేమి చేయుచున్నావు వాఁడు దయగలవాఁడుగదా పులికడుపున చలిచీమ పుట్టునా ఔరా పాపఫలము తప్పునా భక్తులను [illegible]ంచినఁ బరమేశ్వరుఁడూరకుండునా అట్లు నివ్వెరపోయి చూతురేల ఏమనుమంటివి మీరును నుపేక్ష వహించినచో నిఁక దిక్కేది నా పెంపు సొంపైనను దలఁపక పోతివికదా ఆశ కంతము లేదుకదా ఇతఁడు విష్ణువైనచో నా యదృష్ట మేమందును.

2

మ. రా. శ్రీ. వేంకట్రామా కంపెనీవారికి అనియున్న పదసమూహమున మ. రా. శ్రీ. యనగా నర్థమేమో తెలియునా ?

మహారాజశ్రీ. ఈ పొడియక్షరములవలన నసలు పదము గుర్తించుటకు సంకేతాక్షరముల యంత్యమునఁగూడ బిందువుపయోగింతురు.

సీ. సీసపద్యము — సం. సంవత్సరము. — చొ. — చొప్పున — రూ. రూప్యములు మొ. మొదలగు — ఉదా — ఉదాహరణము ఆ. వె. ఆటవెలఁది — తే. గీ. తేటగీతి; ఈ సంజ్ఞల గమనింపుము.

24వ పాఠము

శబ్దలక్షణము - నామవాచకము

1. శ్రీకృష్ణరాయలు శత్రుపురములను దహించెను.

2. ఝాన్సీరాణి ఇంగ్లేయులను వెళ్లిపించెను.

3. స్వర్గమునందు ఐరావతమను గజమున్నది.

ఇందు గుఱుతింపఁబడిన పదము లేభాషాభాగములు? నామవాచకములు. ఇవి యన్నియును నొకేరీతిగా నున్నవా?

లేవు. కొన్ని మనుష్యులయు, కొన్ని జంతువులయు కొన్ని స్థలములయు, వస్తువులయు, నామములు. కొన్ని యేక వచనములు, కొన్ని బహువచనములు, కొన్ని మహద్వాచకములు, కొన్ని మహతీవాచకములు, కొన్ని అమహద్వాచకములు. కొన్ని ప్రథమావిభక్తిలో నున్నవి. కొన్ని ద్వితీయావిభక్తిలో నున్నవి. ఇట్లు వాచక, వచన, విభక్తులలో భేదము లున్నవి.

నామవాచకమునకు శబ్దలక్షణము చెప్పవలెనన్నచో వాని వాచక, వచన, విభక్తులెట్టివో వివరింపవలెను. అది వాక్యములో కర్తగానున్నది. కర్మగానున్నదియును వివరింపవలెను.

శ్రీకృష్ణరాయలు:—

నామవాచకము
ఏకవచనము
మహాద్వాచకము
ప్రథమ పురుష
ప్రథమావిభక్తి

దహించెను అను క్రియకు కర్త.

శత్రుపురములను:—

నామవాచకము
బహువచనము
అమహద్వాచకము
ప్రథమపురుష
ద్వితీయావిభక్తి

దహించెను అను క్రియకు కర్మ.

ఝాన్సీరాణి:—

నామవాచకము
ఏకవచనము
మహతీవాచకము
ప్రథమపురుష
ప్రథమావిభక్తి

వెలిపించెను అను క్రియకు కర్త.

అభ్యాసము

వీనియందలి నామవాచకముల శబ్దలక్షణములను తెలుపుము.

1. పరీక్షిత్తును శృంగి శపించెను.
2. మంత్రులు దుఃఖించిరి.
3. రాజరక్షణమునకు ప్రయత్న మారంభమాయెను.
4. కాశ్యపుఁడు మంత్రవేది.
5. ఆ మహాత్ముఁడు హస్తినాపురికి బయలుదేరి వచ్చుచుండెను.
6. తక్షకుఁడు కాశ్యపునిఁ గలిసికొనెను.
7. కాలసర్పమై వృక్షమును గాటువేసెను.
8. మాంత్రికుఁడు బూడిదను చెట్టుగాఁ జేసెను.
9. చిలుకలతో, కోకిలతో నది తిరిగి జీవించెను.
10. సరస్వతి యా బాలుని ముఖమం దున్నది.
11. తపశ్శాలికి సాధ్యము కాని దేమి ?
12. శుకునివలన విష్ణుకథలు విని నృపతి ముక్తుఁడయ్యెను.

25 వ, పాఠము

సర్వనామములు - శబ్దలక్షణము

నేను పద్యమును వ్రాసితిని.

దానిని వినుము.

ఈ గీతచే గుర్తింపఁబడిన వే భాషాభాగములు?

సర్వనామములు.

నేను అను పదము నేమందుము?

కర్త. ఆ పదము వ్రాయుట అనుపనిని చేసిన జనరో తెల్పుచున్నది.

అట్లే రెండవ వాక్యములోని కర్తృపద మేది?

ఆ పదము లోపించినది. వినుము అను క్రియకు కర్త 'నీవు' అని ప్రసిద్ధము.

దానిని అనున దే భాషాభాగము?

అదియును సర్వనామమే.

అది ఏ వచనము? ఏ విభక్తి?

'అది' అను పదముయొక్క ద్వితీయా విభక్తి రూపమే 'దానిని' అగును.

అది — అను సర్వనామము ప్రథమ పురుష ఏక వచనము.

నేను :— సర్వనామము దానిని :— సర్వనామము

ఏకవచనము	ఏకవచనము
ఉభయవాచకము	అమహద్వాచకము
ఉత్తమపురుషము	ప్రథమపురుషము
ప్రథమావిభక్తి	ద్వితీయావిభక్తి

వ్రాసితిని అను క్రియకు కర్త. వినుము అను క్రియకుఁ గర్మ.

ఇట్లే సర్వనామము శబ్దలక్షణము దెలుపవలెనన్న;

సర్వనామపురుష, వాచక, వచన విభక్తులఁ దెల్పి వాక్యములో నది కర్తగా నుండెనో, కర్మగా నుండెనో, వివరింపవలెను.

ఈ క్రింది వాక్యములలోని సర్వనామముల శబ్దలక్షణములఁ దెల్పుము.

1. నేను నేఁడే హిందీభాష నేర్చుకొందును.
2. అది రాజభాష యగునుగదా !
3. నీతో నన్నుఁగూడ రమ్మందువా ?

4. మీ నాయన నిన్ను రానిచ్చునా?

5. ఆయన యటువంటివాఁడు కాఁడు.

6. ఇతఁడు భావకవి.

7. భావకవి కానివాఁ డెవఁడు.?

8. అందఱును భావములు వెల్లడింపలేరు.

9. ఆమె కోయిలవలెఁ బాడఁ గలదు.

10. మనము నెమిళ్ళవలెఁ గూయలేమా?

11. అవి యాడునుగాని యింపుగాఁ బలుకునా?

12. వానిఁ కూఁతలకుఁ ద్రాఁచులు పుట్టలలోఁ దూరును.

21506
5-1-71

DAS ART PRESS
TENALI.

వంగపల్లివారివిశ్వాసం

ఏక వచనములో నున్నవి?

కర్తలు బహువచనములో నున్నపుడు క్రియలు ఏవచనములో నున్నవి?

అవికూడ బహువచనములోనికి మారినవి.

ఇందువలనఁ గ్రియలను గుఱించి మనకేమి తెలియుచున్నది?

కర్త యేకవచనములో నున్నచోఁ గ్రియకూడ నేకవచనములో నుండుననియును, గర్త బహువచనములో నుండిన యెడలఁ గ్రియకూడ బహువచనములో నుండుననియును తెలియుచున్నది.

క్రియ యెప్పుడును కర్తయొక్క వచనము ననుసరించి యుండును.

కృష్ణుఁడు వ్రాయుచున్నాఁడు.
సీత వచ్చుచున్నది.
ఆవులు మేయుచున్నవి.

పై వాక్యములందలి కర్తలొకే వాచకములో నున్నవా?

లేవు. 'కృష్ణుఁడు' అనునది మహద్వాచకము, సీత మహతీ వాచకము, ఆవులు అమహద్వాచకము క్రియలు వీని ననుసరించియే యున్నవిగదా! అది యెట్లు- 'కృష్ణుఁడు వ్రాయు

న్నాడు' అనుటలో క్రియ కూడ మహద్వాచకమైనది.
న రెండు వాక్యములలోని క్రియలను క్రమముగా, మహతీ
చక అమహద్వాచకములలో నున్నవి.

కర్తయే వాచకములో నున్నచో క్రియకూడ నదే
చకములో నుండును.

ఇందువలన క్రియ కర్తయొక్క వాచక, వచనముల
నుసరించి యుండునని తెలియనగును.

ఈ క్రింది వాక్యములు చూడుము

1. నేను వ్రాసితిని.
2. అతడు వ్రాసినాడు.
3. నీవు వ్రాయుచున్నావు.

ఇందలి కర్తలన్నియు నే భాషా భాగములు!

సర్వనామములు

ఇవి యన్నియు నొక్క పురుషమున నున్నవా?

లేవు 'నేను' అనునది ఉత్తమ పురుషము. 'అతడు,'
ప్రథమ పురుషము. 'నీవు' మధ్యమ పురుషము.

ఉత్తమ పురుష సర్వనామమైన 'నేను' కర్తయై
నప్పుడు 'వ్రాసితిని' అను క్రియకూడ నా పురుషముననే
యున్నది. ఇట్లే మిగిలిన రెండు వాక్యములలోఁగూడ
జూడుము